AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
బుధవారం 28, మే 2025 | సంపుటి : 15 | సంచిక : 209 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : యం.దాస్
akshithanews | akshithatelugudaily






## ఉగ్రవాద ముల్లునే
# ఏరిపడేస్తాం

- 1947లో దేశాన్ని ముక్కలు చేసిన దగ్గర నుంచీ పాక్‌ది ఉగ్రబాటే
- పివోకే స్వాధీనంలో పటేల్ మాటలను లక్ష్యపెట్టని పాలకులు
- అదే ఇప్పటికీ మనలను వేధిస్తోంది
- గుజరాత్ పర్యటనలో దేశభక్తి కనిపించింది
- ఇది భారత్ ప్రజల హృదయాలను ఆవిష్కరించింది
- రెండోరోజు గుజరాత్ పర్యటనలో మోడీ

భారత్ నుంచి ఉగ్రవాద ముల్లును ఏరేస్తామని ప్రధాని మోడీ చెప్పారు. గుజరాత్ పర్యటనలో భాగంగా రెండో రోజు మంగళవారం ప్రధాని మోడీ గాంధీనగర్‌లో ర్యాలీ నిర్వహించారు. తర్వాత మహాత్మా మందిర్‌లో రూ.5,536 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ప్రధాని మాట్లాడుతూ.. మరోసారి పాకిస్తాన్‌ను లక్ష్యంగా చేసుకుని కీలక వ్యాఖ్యలు చేశారు.

2లో



వివరాలు 2లో

## జూన్ 2న కవిత
# కొత్త పార్టీ

- షర్మిల లాగే పాదయాత్రకు సన్నాహాలు
- కేసీఆర్ డైరెక్షన్‌లోనే కవిత కొత్త పార్టీ
- బిజెపి ఎంపి రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు




## భూభారతి పేద
# రైతులకు చుట్టం

- ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలి
- జూన్ 3 నుంచి 20 వరకు మూడోదశ రెవెన్యూ సదస్సులు
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో కొత్త టెక్నాలజీని వాడాలి
- అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి
- మంత్రులు, అధికారులతో సిఎం రేవంత్ వీడియో కాన్ఫరెన్స్

వివరాలు 6లో





## మోడీ హయాంలో దేశం
# ఆర్థికంగా బలోపేతం

- ఎకానమిలో నాలుగో స్థానంలో భారత్
- అంజయ్యకు జరిగిన అవమానమే..రేవంత్‌కు జరిగింది
- సిఎం రేవంత్‌కు అపాయింట్‌మెంట్ ఇవ్వని రాహుల్
- ఆపరేషన్ సింధూర్, ఆర్మీని అవమానిస్తే ప్రజలు సహించరు
- మోడీ 11 ఏళ్ల పాలనను చూసి తట్టుకోలేక పోతున్న ఖర్గే
- బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్

మోదీ పాలనలో న్యాయవ్యవస్థ బలోపేతం అయిందని బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ ఉద్ఘాటించారు. కాంగ్రెస్ హయాంలో దేశం ఎకానమిలో పదోస్థానంలో ఉండేదని.. మోదీ పాలనలో 4వ అతిపెద్ద ఎకానమి దేశంగా ఎదిగిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ మూడుసార్లు ఎన్నికల్లో ఓడిపోయిందని.. అయినా ప్రధానిగా మోదీ ఎదుగుదలను జీర్ణించుకోలేక పోతున్నారని మండిపడ్డారు.

వార్త 2లో

## సింగరేణి జాగృతి
# ఆవిర్భావం

### కోఆర్డినేటర్లను నియమించిన కవిత

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేతృత్వంలో సింగరేణి జాగృతి ఆవిర్భావించింది. మంగళవారం తన నివాసంలో సింగరేణి కార్మికులతో కవిత సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా కార్యాచరణ ఉంటుందన్నారు. టీ-బీజీకేఎస్‌తో సమన్వయం చేసుకుంటూ పని చేస్తామన్నారు. బహుజనులు, యువతకు ప్రాధాన్యత కల్పిస్తాం అని కవిత స్పష్టం చేశారు. సింగరేణి 11 ఏరియాలకు కోఆర్డినేటర్లను నియమించినట్లు- పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా, సంస్థను కాపాడటమే ధ్యేయంగా సింగరేణి జాగృతి ఏర్పాటైందన్నారు. సింగరేణి ప్రాంతంలో తెలంగాణ జాగృతి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతాం. కేసీఆర్ నాయకత్వంలో డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్దరించి సింగరేణిని రక్షించుకున్నామని.. అలాంటి సంస్థను కాంగ్రెస్ ప్రభుత్వం తమ అవినీతితో అంతం చేయాలని చూస్తోందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని నరేంద్రమోదీ కోసం పని చేస్తున్నాడని కవిత డిమాండ్ చేశారు.



## రాజీవ్ యువ వికాస్ లబ్దిదారులకు శుభవార్త

### జూన్ 2న మంజూరు పత్రాలు అందిస్తాం: సీతక్క

తెలంగాణలోని నిరుద్యోగులకు మంత్రి సీతక్క శుభవార్త తెలిపారు. ఉపాధి అవకాశల కల్పన కోసం రాజీవ్ యువ వికాసం ద్వారా జూన్ 2న లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేయనున్నామని వెల్లడించారు. రూ. లక్ష లోపు యునిట్లకు మొదటి దశలో ప్రొసిడింగ్స్ ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించినట్లు తెలిపారు.



వార్త 2లో

# జూన్ 2న కవిత కొత్త పార్టీ

## షర్మిల లాగే పాదయాత్రకు సన్నాహాలు

## కేసీఆర్ డైరెక్షన్‌లోనే కవిత కొత్త పార్టీ

## బిజెపి ఎంపి రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు



**మెదక్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో ఎమ్మెల్సీ కవిత పాదయాత్ర చేస్తారని, అలాగే జూన్ 2న కొత్త పార్టీ ప్రకటన చేస్తారని మెదక్ ఎంపి రఘునందన్ రావు తెలిపారు. జూన్ 2న కవిత కొత్త పార్టీ రాబోతుందని, పార్టీ పెట్టి షర్మిల తరహాలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేయనుందని అన్నారు. తుఫ్రాన్ లో రఘునందన్ రావు పర్యటించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బిఆర్ఎస్ లో జరుగుతున్న పరిణామాలపై జోస్యం చెప్పారు. మాజీ సిఎం కెసిఆరే కవితతో పార్టీ పెట్టిస్తున్నారని అన్నారు. తండ్రి, కుమార్తె మధ్య మధ్యవర్తులెందుకని ప్రశ్నించారు. కవిత గెలిచినప్పుడు కెసిఆర్ దేవుడయ్యారని, ఇప్పుడు దెయ్యం ఎలా అయ్యారని విమర్శించారు. దెయ్యాల మధ్య పదేళ్ల రాజకీయం ఎందుకని రఘునందన్ ఎద్దేవా చేశారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాసిన లేఖ రాష్ట్ర రాజకీయాల్లో సంచలనమైంది. ఈ లేఖపై ఇప్పటికే అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ నేతలు తమదైన శైలిలో వ్యంగ్య బాణాలు సంధిస్తున్నారు. అలాంటి వేళ మెదక్ ఎంపీ , బీజేపీ నేత రఘునందన్ రావు మరోసారి స్పందించారు. ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. తండ్రి, కుమార్తెల మధ్య మధ్యవర్తులెందుకని ఆయన సూటిగా ప్రశ్నించారు. జూన్ 2వ తేదీన కవిత కొత్త పార్టీ రాబోతోందని ఆయన జోస్యం చెప్పారు. అనంతరం తెలంగాణలో కవిత పాదయాత్ర చేస్తారని ప్రకటించారు. కవిత గెలిచినప్పుడు కేసీఆర్ దేవుడయ్యారని.. మరి ఇప్పుడు దెయ్యం ఎలా అయ్యారంటూ ఎంపీ రఘునందన్ సందేహం వ్యక్తం చేశారు. ఏప్రిల్ 27వ తేదీన బీఆర్ఎస్ రజతోత్సవ సభ వరంగల్‌లో నిర్వహించారు. ఈ సభకు పార్టీ నేతలతోపాటు– కార్యకర్తలంతా భారీగా తరలి వచ్చారు. అనంతరం ఈ సభలో తన తండ్రి కేసీఆర్ ప్రసంగంతోపాటు– కొన్ని అంశాలతో కూడిన లేఖను ఆయనకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత రాశారు. అయితే ఈ లేఖ ఇటీవల సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ లేఖను లక్ష్యంగా చేసుకుని బీఆర్ఎస్ పార్టీపై కాంగ్రెస్, బీజేపీ అగ్రనేతలు తమదైన శైలిలో విమర్శలు గుప్పిస్తున్నారు. ఆ తర్వాత కేసీఆర్‌తో ఆ పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ వరుసగా సమావేశమవుతున్నారు. మరోవైపు.. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా మేడిగడ్డ రిజర్వాయర్ నిర్మాణంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను రేవంత్ రెడ్డి సర్కార్ ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ ఎదుట హాజరుకావాలంటూ కేసీఆర్‌తోపాటు– హరీష్ రావు, ఈటల రాజందర్‌లకు నోటీసులు జారీ అయ్యాయి. జూన్ 5వ తేదీన కమిషన్ ఎదుట హాజరు కావాలంటూ బీఆర్ఎస్ చీఫ్‌కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ జారీ చేసిన ఆదేశాల్లో స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఈ టాపిక్ డైవర్షన్ కోసమే ఈ లెటర్ పాలిటిక్స్ అనే ఓ చర్చ సైతం రాష్ట్రంలో కొనసాగుతోంది.-----

# మోడీ హయాంలో దేశం ఆర్థికంగా బలోపేతం

## ఎకానమీలో నాలుగో స్థానంలో భారత్

## అంజయ్యకు జరిగిన అవమానమే..రేవంత్‌కు జరిగింది

## సిఎం రేవంత్‌కు అపాయింట్‌మెంట్ ఇవ్వని రాహుల్

## ఆపరేషన్ సింధూర్, ఆర్మీని అవమానిస్తే ప్రజలు సహించరు

## మోడీ 11 ఏళ్ల పాలనను చూసి తట్టుకోలేక పోతున్న ఖర్గే

## బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మోదీ పాలనలో న్యాయవ్యవస్థ బలోపేతం అయిందని బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ ఉద్ఘాటించారు. కాంగ్రెస్ హయాంలో దేశం ఎకానమీలో పదోస్థానంలో ఉండేదని.. మోదీ పాలనలో 4వ అతిపెద్ద ఎకానమీ దేశంగా ఎదిగిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ మూడుసార్లు ఎన్నికల్లో ఓడిపోయిందని.. అయినా ప్రధానిగా మోదీ ఎదుగుదలను జీర్ణించుకోలేక పోతున్నారని మండిపడ్డారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడమనేది తెలంగాణ ప్రజలకు జరిగిన అవమానంగా చూడాలని లక్ష్మణ్ తెలిపారు. గతంలో అంజయ్యకు అవమానం జరిగిందని..ఇప్పుడు రేవంత్‌రెడ్డికి జరుగుతుందని లక్ష్మణ్ గుర్తుచేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో ఎంపి లక్ష్మణ్ మీడియాతో మాట్లాడారు. మావోయిస్టులు ఆయుధాలు వదిలి జనజీవన స్రవంతిలో కలిస్తే చర్చలు ఉంటాయని స్పష్టం చేశారు. కొంతమంది ఆపరేషన్ సిందూర్‌ను, ఆర్మీని అవమానించడాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కుటుంబ కలహాలు, ఆర్థిక సమస్యల నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత లేఖ రాసిందని తెలుస్తోందని అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా ఈటల రాజేందర్ నోటీసులకు సమాధానం ఇస్తారని లక్ష్మణ్ చెప్పుకొచ్చారు. మల్లికార్జున ఖర్గే 11 ఏళ్ల మోదీ పాలనను పీడకలగా చెప్పడం సరికాదని అన్నారు. ఎమర్జెన్సీని తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అది ఓ పీడకల అని విమర్శించారు. ఓబీసీ రిజర్వేషన్‌ను అడుగు అడుగునా అడ్డుకుంది ప్రతిపక్షనేత రాహుల్ గాంధీనే అని విమర్శించారు. కాంగ్రెస్ 50 ఏళ్ల పాలనలో చేయలేనిది మోదీ 11 ఏళ్లలో చేశారని అన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించడంలో దేశం అగ్రస్థానంలో ఉందని లక్ష్మణ్ చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ రూ. 50లక్షల కోట్లలో.. కేవలం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు రూ. 11లక్షల కోట్లను మోదీ కేటాయించారని లక్ష్మణ్ స్పష్టం చేశారు. మోదీ హయాంలో దేశం వందశాతం అభివృద్ధి చెందితే కాంగ్రెస్ హయాంలో 50శాతం కూడా అభివృద్ధి చెందలేదని విమర్శించారు. మోదీ హయాంలో 7.4శాతం జీడీపీ వృద్ధి చెందిందని గుర్తుచేశారు. అతి త్వరలోనే మూడో ఆర్థిక దేశంగా భారతదేశం అవతరించపోతుందని ఉద్ఘాటించారు. ఇప్పటి–కై–నా మల్లికార్జునఖర్గే ఆలోచించి మాట్లాడాలని లక్ష్మణ్ హితవు పలికారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలన పైనా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే విషం చిమ్మారని లక్ష్మణ్ ఆరోపించారు. మీడియా స్వేచ్ఛకు ప్రాధాన్యత ఇచ్చారు.. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేశారు మోడీ.. దేశంలో అభివృద్ధి తారాస్థాయికి చేరుకుంటుందని గుర్తు చేశారు. కానీ, ఎమర్జెన్సీ పెట్టింది కాంగ్రెస్ అని మండిపడ్డారు. అయితే, ప్రపంచంలో నాల్గవ ఆర్థిక శక్తిగా భారత్ చేరుకుంది.. బీజేపీ, మోడీకి పెరుగుతున్న ఆదరణను కాంగ్రెస్ జీర్ణించుకోలేక పోతుందన్నారు. ఇక, పేదరికం అనుభవించిన వ్యక్తి మోడీ అని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ తెలిపారు. మోడీని కులం పేరుతో రాహుల్ గాంధీ దూషించారు.. ఇక, రాహుల్ గాంధీ ప్రధాని అవుతాడని ఖర్గే భయంకరమైన కలలు కంటున్నాడని ఎద్దేవా చేశారు. దేశంలో యువత ఉద్యోగాలు చేసే వారుగా కాకుండా.. ఉద్యోగాలు ఇచ్చే వారిగా తయారు చేస్తున్నారు మోడీ అని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా దేశ ప్రతిష్ట పెరుగుతుంటే.. మోడీని నాయకునిగా కీర్తిస్తుంటే గర్వకారణం కాదా అనేది ఖర్గే చెప్పాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు. అయితే, ఆపరేషన్ సింధూర్ లాంటి దాడులతో పాకిస్తాన్ కు కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఎప్పుడైనా చేశారా అని ఎంపీ లక్ష్మణ్ ప్రశ్నించారు. పడిగాపులు పడ్డారు.. కొండను తవ్వి ఎలుకను కూడా పట్టలేదని విమర్శించారు.

# ఉగ్రవాద ముల్లునే ఏరిపడేస్తాం





## 1947లో దేశాన్ని ముక్కలు చేసిన దగ్గర నుంచీ పాక్‌ది ఉగ్రబాటే

## పివోకే స్వాధీనంలో పటేల్ మాటలను లక్ష్యపెట్టని పాలకులు

## అదే ఇప్పటికీ మనలను వేధిస్తోంది

## గుజరాత్ పర్యటనలో దేశభక్తి కనిపించింది

## ఇది భారత్ ప్రజల హృదయాలను ఆవిష్కరించింది

## రెండోరోజు గుజరాత్ పర్యటనలో మోడీ

**గాంధీనగర్, అక్షిత ప్రతినిధి :**

భారత్ నుంచి ఉగ్రవాద ముల్లును ఏరేస్తామని ప్రధాని మోడీ చెప్పారు. గుజరాత్ పర్యటనలో భాగంగా రెండోరోజు మంగళవారం ప్రధాని మోడీ గాంధీనగర్‌లో ర్యాలీ నిర్వహించారు. తర్వాత మహాత్మా మందిర్‌లో రూ.5,536 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ప్రధాని మాట్లాడుతూ.. మరోసారి పాకిస్తాన్‌ను లక్ష్యంగా చేసుకుని కీలక వ్యాఖ్యలు చేశారు. దేశం నుండి ఉగ్రవాద ముల్లును తొలగించాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. నేను గత రెండు రోజులుగా గుజరాత్‌లో ఉన్నాను. నిన్న వడోదర, దాహోద్, భుజ్, అహ్మదాబాద్.. ఈరోజు గాంధీనగర్‌ను సందర్శించాను. నేను ఎక్కడికి వెళ్ళినా.. అది కాషాయ సముద్రం గర్జించే శబ్దంలాగా, దేశభక్తి తరంగంలా అనిపించింది. కాషాయ సముద్రం గర్జన, రెపరెపలాడే త్రివర్ణ పతాకం, ప్రతి హృదయంలో మాతృభూమి పట్ల అపారమైన ప్రేమను చూపించింది. ఇది చూడటానికి మరపురాని దృశ్యం అని ఆయన అన్నారు. 1947 లో దేశం మూడు భాగాలుగా విభజించబడింది. ఆ రాత్రినే, కాశ్మీర్‌లో మొదటి ఉగ్రవాద దాడి జరిగింది. మన దేశంలో కొంత భాగాన్ని ముజాహిదీన్ పేరుతో ఉగ్రవాదులను ఉపయోగించి పాకిస్తాన్ స్వాధీనం చేసుకుంది. ఆ రోజున, మనకు పిఓకె వచ్చే వరకు మన సాయుధ దళాలు ఆగకూడదని సర్దార్ పటేల్ చెప్పినా.. ఎవరూ ఆయన మాట వినలేదు. ఇప్పుడు మనం గత 75 సంవత్సరాలుగా ఈ ఉగ్రవాదాన్ని ఎదుర్కొంటున్నాం. పహల్గామ్ కూడా దానికి ఒక ఉదాహరణ. పాకిస్తాన్‌తో యుద్ధాలు జరిగినప్పుడు, మేము పాకిస్తాన్‌ను మూడుసార్లు ఓడించాం అని మోడీ చెప్పారు. ఒక శరీరం ఎంత బలంగా ఉన్నా, ఒక ముల్లు గుచ్చుకుంటే అంతా నొప్పిగా మారుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పాకిస్థాన్ మద్దతుతో దేశంలోకి ప్రవేశిస్తున్న ఉగ్రవాదమే ఆ ముల్లు అని, దాన్ని తొలగించాల్సిన సమయం వచ్చిందని ఆయన గుర్తు చేశారు. దేశ భద్రత, అభివృద్ధి, సంస్కృతి, జాతీయ గౌరవం గురించి మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. గుజరాత్‌లోని ప్రతి మూలలో దేశభక్తిని చూశానని, ఇది కేవలం గుజరాత్‌కు మాత్రమే పరిమితం కాదన్నారు. ప్రతి భారతీయుడి హృదయంలో ఉందని మోదీ పేర్కొన్నారు. గుజరాత్ పర్యటనలో రెండో రోజు వడోదర, దాహోద్, భుజ్, అహ్మదాబాద్ వంటి ప్రాంతాలను సందర్శించిన తర్వాత మోదీ గాంధీనగర్‌లో పలు కార్యక్రమాలను ప్రారంభించారు. 1947 విభజన తర్వాత మొదలైన ఉగ్రవాద దాడులను గుర్తు చేసిన ఆయన, ఆ రోజు ముజాహిదీన్‌ను అంతమొందించి, సర్దార్ పటేల్ సలహాను పాటించి ఉండి ఉంటే, ఈ 75 ఏళ్ల ఉగ్రవాద చక్రం మనకు కనిపించేది కాదన్నారు. పాకిస్థాన్ ఇప్పటికీ ఉగ్రవాదాన్ని ఒక పరోక్ష యుద్ధంగా వినియోగించుకుంటోందని, కానీ అది నిజానికి ఒక వ్యూహాత్మకమైన యుద్ధమేనన్నారు ప్రధాని మోదీ. ఇటీవలి కాలంలో జరిగిన భారత ఉగ్రవాద వ్యతిరేక చర్యల గురించి కూడా ప్రధాని వివరించారు. 22 నిమిషాల్లో భారత్ 9 పాకిస్థాన్ ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఇది కెమెరాల ముందే జరిగింది. ఇక రుజువుల కోసం ఎవరిని అడగాల్సిన అవసరం లేదు. శవపేటికలపై పాక్ జెండాలు పెట్టి, వారికి సెల్యూట్ చేయడం ద్వారా, వారు ఉగ్రవాదాన్ని తమ అధికారిక విధానంగా చెప్పుకున్నారు. ఈ వ్యాఖ్యల ద్వారా ప్రధాని మోదీ, దేశ భద్రతపై మౌనంగా ఉండకుండా, ధైర్యంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. 2014 మే 26న నేను ప్రధాని పదవిని స్వీకరించాను. అప్పటి భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో 11వ స్థానం. కానీ ప్రస్తుతం అది నాలుగో స్థానానికి చేరిందని మోదీ గుర్తు చేశారు. ప్రపంచమంతా కరోనా, ప్రకృతి వైపరీత్యాలు, ఆర్థిక సంక్షోభాలు వంటి సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ భారతదేశం తన గమ్యాన్ని వదులుకోలేదని ఆయన అన్నారు. మన లక్ష్యం 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్. స్వాతంత్య్రం పొందిన 100 సంవత్సరాల సందర్భంగా, మన దేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలబెట్టే లక్ష్యంతో ముందుకెళ్తున్నామన్నారు. శాంతియుత సహజీవనం భారత్ లక్ష్యమని, కానీ, ఆ శాంతిని సవాలు చేస్తే, భారతదేశం తక్షణమే స్పందిస్తుందని, ఇది వీరుల భూమి అని మోదీ వెల్లడించారు.






# రాజీవ్ యువ వికాస్ లబ్దిదారులకు శుభవార్త

## జూన్ 2న మంజూరు పత్రాలు అందిస్తాం: సీతక్క

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలోని నిరుద్యోగులకు మంత్రి సీతక్క శుభవార్త తెలిపారు. ఉపాధి అవకాశల కల్పన కోసం రాజీవ్ యువ వికాసం ద్వారా జూన్ 2న లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేయనున్నామని వెల్లడించారు. రూ. లక్ష లోపు యునిట్లకు మొదటి దశలో ప్రొసిడింగ్స్ ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించినట్లు తెలిపారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సం సందర్భంగా రేవంత్ ప్రభుత్వం ఎంపికైన లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందించనున్నట్లు ప్రకటించారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ప్రభుత్వం తమదని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఒక వైపు ప్రభుత్వ ఉద్యోగాలను కల్పిస్తూనే.. మరో వైపు స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామన్నారు. మొదటి విడతలో రూ. లక్ష లోపు యునిట్లకు ప్రొసిడింగ్స్ ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించిందని, దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులంతా రాజీవ్ యువ వికాసాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. నిరుద్యోగుల పాలిట వరంగా రాజీవ్ యువ వికాసం నిలుస్తోందని, బడుగు బలహీన వర్గాలు, పేద యవత జీవితాల్లో రాజీవ్ యువ వికాసం వెలుగులు నింపనుందని వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే నిర్మల్ జిల్లా కలెక్టర్ పై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేసింది. నాయక్ పోడులు అంటే నిర్మల్ జిల్లా కలెక్టర్ కు తెలియకపోవడం బాధాకరం అన్నారు. అధికారిగా ఉన్నప్పుడు వాళ్లు అన్ని తెలుసుకోవాలని సూచించారు. ఏ కులం, ఏ రిజర్వేషన్ వస్తదో తెలియకపోవడం వారి తప్పు.. రాజ్యంగాన్ని చదవాలని తెలిపింది. ఏ కులం వారికి ఏయే రిజర్వేషన్లు, ఏం హక్కులు ఉన్నాయే తెలుసుకోని వాటిని అమలు చేయాలని చెప్పుకొచ్చింది. ఇలాంటి సమస్య ఎక్కడెక్కడా ఉందో నా దృష్టికి తీసుకురండీ.. ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ద్వారా సర్టిఫికెట్ల సమస్య పరిష్కరించేందుకు అన్ని జిల్లాల కలెక్టర్లకు లెటర్లు పంపిస్తామని మంత్రి సీతక్క వెల్లడించారు. అయితే, నాయక్ పోడ్ వారికి ప్రత్యేక గుర్తింపు వచ్చే విధంగా చూస్తామని మంత్రి సీతక్క అన్నారు. ముఖ్యంగా పేదల పక్షాన ఈ ప్రభుత్వం నిలపడుతుంది.. పోడు భూముల సమస్యను ప్రభుత్వంతో మాట్లాడి.. నెరవేరే విధంగా చూస్తాను అని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లలో ప్రత్యేకంగా కొన్ని ఇళ్లు నాయక్ పోడ్లకు అందించేలా మంత్రితో మాట్లాడతాను అని పేర్కొన్నారు. అలాగే, జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి కుల ధ్రువీకరణ పత్రం వచ్చే విధంగా చూస్తామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. ఇక, ఆదివాసీల త్యాగాలు ఎక్కువ.. ఫలాలు తక్కువ అని మంత్రి సీతక్క తెలిపింది. గిరిజన ప్రాంతాలలో నీరు ఉన్నా.. కానీ, ఆదివాసీలకు ప్రయోజనం లేదు అన్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలో ఆదివాసీల ఉన్నారు.. ఆదివాసీలకు ప్రత్యేక గుర్తింపు లేక నిధులు ఏర్పాటు–చేయలేక పోతున్నారు.. జాతి, కులగణన లేనప్పుడు ప్రత్యేక నిధులు కేటాయించడం సాధ్యం కాదని వెల్లడించింది. ఆందరి కులాల దేవుళ్లను గౌరవిద్దాం.. అంతిమంగా మన జాతికి ఉన్న సాంస్కృతిక కార్యక్రమాలను కాపాడుకుందాం.. జాతి గుర్తింపు ఉండాలంటే వేషధారణ ముఖ్యం అని సూచించింది. ములుగు లాంటి ప్రాంతాలలో కాకతీయుల కాలంలో భాష మారింది అని సీతక్క చెప్పారు.

# అవినీతిలో మునిగిన బిఆర్ఎస్ నేతలు

## నీతులు పలికితే జనం నమ్మరు

## లీక్కర్ కవిత ఎవరికి నీతులు చెబుతారు

## మండిపడ్డ బిజెపి నేత ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్ అక్షిత ప్రతినిధి :**

బీఆర్ఎస్ పార్టీపై బీజేపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తీవ్రంగా విరుచుకుపడ్డారు. పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని దోచిన బీఆర్ఎస్ ఇప్పుడు నీతి గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. లిక్కర్ కేసులో జైలు నుంచి వచ్చి కవిత ఎవరికి నీతి పాఠాలు చెబుతోందని అంటూ ప్రశ్నించారు. కుంభకోణాలకు సంబంధించి కేసీఆర్, కేటీఆర్‌లకు నోటీసులు వచ్చాయని, ఇవి రాజకీయ నోటీసులు కాకుండా అవినీతి ఆరోపణలపై విచారణ నోటీసులేనని స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రధాన ప్రతిపక్ష నేతగా, ఎమ్మెల్యేగా విఫలమయ్యారు. కేటీఆర్ ఇప్పటికే అనేక విచారణలకు లోనవుతున్నారు. ఇదే సమయంలో హరీష్ రావు, కవిత వంటి నేతలు కూడా అవినీతి ఆరోపణలను ఎదుర్కొంటున్నారు. అందుకే ఈ నేతలు తక్షణం తమ పదవులకు రాజీనామా చేయాలని అన్నారు. ఈటల రాజేందర్‌కు వచ్చిన నోటీసులపై పార్టీ స్థాయిలో చర్చించి తదుపరి కార్యాచరణ చేపడతామని వెల్లడించారు. ఈటలపై విచారణ జరుగుతుంది. ఈ విచారణలో బీఆర్ఎస్ నేతల అవినీతి ఆరోపణలు బట్టబయలవుతాయని మేము ఆశిస్తున్నాం, అని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తెలిపారు. కవిత లేఖ బయటకు వచ్చిందన్నదే కాదు.. డీల్ బయటపడినందుకే వాళ్లకు భయం అంటూ బీఆర్ఎస్ నేతలను మరోసారి విమర్శించారు. నీతి ఆయోగ్ 10వ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనడాన్ని స్వాగతిస్తున్నట్లు ప్రభాకర్ తెలిపారు. అయితే 9వ సమావేశానికి హాజరుకాలేదని గుర్తుచేస్తూ, అప్పుడు ముఖ్యమంత్రి ఎవరినిమిత్తం, ఎందుకోసం గైర్హాజరయ్యారనే ప్రశ్నను ఆయన లేవనెత్తారు. నీతి ఆయోగ్ సమావేశాల ఉద్దేశం రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందన్న దానిపై కేంద్రం నమ్మకం పెట్టుకున్నదని ఆయన అన్నారు. రెవంత్ రెడ్డి ఫెడరల్ స్పూర్తితో సమావేశంలో పాల్గొనడం సానుకూల పరిణామం. కానీ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పాటించడం లేదు. కనీసం ఇప్పుడు అయినా వాటిని అమలు చేయాలని అధికార యంత్రాంగానికి సీఎం ఆదేశాలు ఇవ్వాలని సూచించారు.

# విత్తనాలు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు

## జిల్లా కలెక్టర్ హెచ్చరిక



**వరంగల్,అక్షిత బ్యూరో:**

విత్తనాలను అధిక ధరలకు అమ్మితే ఫర్టిలైజర్ షాపుల యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హెచ్చరించారు. మంగళవారం నర్సంపేట పట్టణంలోనిపరమేశ్వర వితన విక్రయ దుకాణం, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్, రసీదు పుస్తకాలు, ధరల పట్టిక, తూకం యంత్రం, విత్తన ప్యాకెట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం గుర్తించిన నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు అమ్మాలని, సంబంధిత కంపెనీ పేరుతో రసీదు తప్పనిసరిగా రైతులకు అందించాలని ఆదేశించారు. కల్తీ, నాణ్యత లేని విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. నిబంధనలు ఉల్లంఘించి ఎక్కువ ధరలకు అమ్మితే షాపు లైసెన్స్ రద్దుచేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. దుకాణంలో నిల్వల వివరాలను ప్రతిరోజు వ్యవసాయ శాఖ అధికారులకు అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, ఏడీఏ దామోదర్, వ్యవసాయ అధికారి కృష్ణ తదితరులు ఉన్నారు.

# చిలుకా ప్రవీణ్‌పై చర్యలు తీసుకోవాలి





**మిర్యాలగూడ, మే 27 అక్షిత ప్రతినిధి :**

ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ యూ ట్యూబ్ లో ప్రసారం చేసి ముస్లింల మనోభావాలను దెబ్బ తీసిన చిలకా ప్రవీణ్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని, యు న్యూస్ యూ ట్యూబ్ చానల్ ను రద్దు చేయాలని కోరుతూ మిర్యాలగూడ డిఎస్పి కె.రాజశేఖరరాజుకు, సబ్ కలెక్టరేట్ డిప్యూటీ తహశీల్దార్ చాంద్ కు మంగళవారం సమర్పించిన వినతిపత్రంలో మిర్యాలగూడ జమైతే ఉలేమా నియోజకవర్గ బాధ్యులు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యు న్యూస్ ఛానల్ లో చిలుకా ప్రవీణ్ ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల అనుచిత వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ అతని యూట్యూబ్ ఛానల్ ని రద్దు చేయాలని కోరుతూ అతని మీద 295 సెక్షన్ కింద అతనిపై తీసుకోవాలని కోరారు. అతను భారత రాజ్యాంగంలోనీ ఆర్టికల్ 25, 26, 28 ను ధిక్కరించారని ఆరోపించారు. ఇలాంటి వారితో, ఇలాంటి చానెల్ తో ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో కుల, మతాల మధ్య వర్గ వైషమ్యాలు సృష్టించేలా ఉన్నాయనీ వెంటనే అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉలేమా నియోజకవర్గ బాధ్యులు మౌలానా వలియుల్లా, ముఫ్తీ ఇమ్రాన్, ముఫ్తీ ఉమర్ అఖిల్, ముఫ్తీ సలీం, ముఫ్తీ నజ్మొద్దిన్, మౌలానా అబ్దుల్ మన్నాన్, మౌలానా అతాఉర్రహమాన్, అమీర్ షరీఫ్, ఎఐఎంఐఎం నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి సయ్యద్ ఫరూక్, బిఎంపి పట్టణ అధ్యక్షుడు మొహసిన్, మర్కజ్ పాషా, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానంతో ఆకలి తీర్చడం అభినందనీయం - వెంపటి రవితేజ

## వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**

జిల్లా కేంద్రంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం వద్ద మంగళవారం అమావాస్య తిథి సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వీ104ఏ రీజియన్ -6 సూర్యాపేట వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు వెంపటి రవితేజ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అన్నదానంతో పేదల, బాటసారుల ఆకలి తీర్చడం అభినందనీయమని అన్నారు.అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని అన్నారు.గత కొన్నేళ్లుగా అమావాస్య తిథి రోజున అన్నదాన కార్యక్రమాన్ని దాతల సహకారంతో విజయవంతంగానిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ సమాజ సేవలోభాగస్వాములు కావాలనిఅన్నారు. అన్నదానకార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ గుమ్మడివెల్లి శ్యాంసుందర్, రీజియన్ సెక్రటరీ యమా సంతోష్, ఐఈసీ శింగిరికొండ రవీందర్, క్యాబినెట్ సెక్రటరీ బిక్కుమల్ల కృష్ణ, క్యాబినెట్ ట్రెజరర్ వెంపటి శబరినాథ్, ఐపీసీలు పబ్బతి వేణుమాధవ్, రాచకొండ శ్రీనివాస్, జడ్సీ మాడుగుల మణికంఠ, భానుపురి సేవా బృందం శ్రీరంగం రాము, డిస్ట్రిక్ ఆఫీసర్ జూలకంటి నాగరాజు, దాతలు యామా సుధాకర్ అరుణ, యామా ఉమా, తల్లాడ అశోక్, కందగట్ల రామకృష్ణ, రుద్రంగి శ్రీనివాస్, చందా వెంకన్న, కందిబండ సూరయ్య, వెంకన్న, రతన్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ఇరువైపులా ఉన్న ప్లెక్సీ బోర్డులు తొలగింపు

## మఠంపల్లి ఎస్సై బాబు

**హుజూర్ నగర్,అక్షిత ప్రతినిధి:**

మఠంపల్లి మండల కేంద్రం ప్రధాన రహదారిపై వాహనాల రాకపోగాలకు ఇబ్బందులు కలిగిస్తూ ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తూ,ఇష్టానుసారంగా రోడ్లపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ బోర్డులను,రోడ్డు పైకి వచ్చిన షాపులను,తొలగించి రోడ్డు క్లియర్ చేయించిన మఠంపల్లి ఎస్సై బాబు పోలీస్ సిబ్బంది తో రెండు గంటలసేపు శ్రమించి రోడ్డుకు ఇరువైపులా దుకాణ షాపులు ఏర్పాటుచేసుకున్న ఫ్లెక్సీ బోర్డులను తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా మఠంపల్లి ఎస్సై బాబు మాట్లాడుతూ కిరాణా దుకాణం దారులు,ఇతర షాపులు యాజమాన్యం ఇస్తానుసారంగా రోడ్డుకు ఇరువైపులా ఫ్లెక్సీ బోర్డులు వంటివి ఏర్పాటు చేసి ట్రాఫిక్ అంతరానికి ఇబ్బంది కలిగిస్తున్నారు నిత్యం భారీ వాహన తిరుగుతుంటాయి బోర్డు రోడ్డుపై వచ్చేలా ఏర్పాటు చేయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని,రోడ్లపై ఫ్లెక్సీ బోర్డు పెట్టవద్దని,వాటి వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, రహదారి ఇరువైపుల ఉన్న ఫ్లెక్సీ బోర్డులను తొలగిం చడం జరిగిందని అన్నారు. అదేవిధంగా వాహన రాకపోకలకు అంతరాయం కలిగిస్తూ నడిరోడ్డుపై ఫ్లెక్సీ బోర్డులు ఏర్పాటు చేసి ఆటంకం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు.ఆయనతోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# గుడిసె వాసులకు ఇండ్ల స్థలాలు, ఇండ్లు,ఇప్పించాలి ఎమ్మెల్యే కూనంనేని కి వినతి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ నగరం లో ఇండ్లు లేక గుడిసెలు వేసుకున్న స్టాలిన్ నగర్ కాలనీ వాసులకు ప్రభుత్వం ద్వారా వ్యక్తి గత ఇండ్ల స్థలాలు, కేటాయించడం గురించి ఎమ్మెల్యే కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు కు, కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి కార్యదర్శి, కి స్టాలిన్ నగర్ ప్రజల తరుపున సిపిఐ ఎంఎల్ లిబరేషన్ వరంగల్ జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరి బృందం వినతి పత్రం సమర్పించారు.స్టాలిన్ నగర్ వాసులకు ఇండ్ల స్థలాలు,ఇండ్లు ఇచ్చేందుకు మద్దతు కావాలన్నారు.ఈ సందర్భంగా తనని కలిసిన బాధితులకు ఎమ్మెల్యే కునంనేని సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.పలు కమ్యూనిస్టు సంఘాల నేతలు పాల్గొన్నారు.



# బాణోత్ మదన్ లాల్ మృతి తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది

## -మదన్ లాల్ మృతి పార్టీకి బడుగు బలహీన వర్గాలకు తీరని లోటు

## -మదన్ లాల్ భౌతిక కాయానికి నివాళ్లు అర్పించిన మాజీ ఎంపీ

## నామ మాజీ ఎమ్మెల్యే సండ్ర



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

వైరా మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బాణోత్ మదన్‌లాల్ మృతి తనకు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం నాడు ఖమ్మం నగరం లోని కవిరాజ్ నగర్ నందు ఉన్న మదన్ లాల్ నివాసానికి వెళ్లి ఆయన భౌతికకాయానికి సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తో కలసి పూల మాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మీడియా తో ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లోకి వచ్చిన నాటి నుండి ప్రజా సమస్యల పై పోరాటం చేసిన నాయకుడు మదన్ లాల్ అన్నారు. గెలిచిన, ఓడిన ప్రజల పక్షాన నిలబడ్డారని పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. రాజకీయాల్లో ఆయన పనితీరు అందరికీ ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. మదన్‌లాల్ తో ఉన్న అనుబంధాన్ని గుర్తుంచేసుకుంటూ ఆయన నియోజకవర్గ ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని ఆయన మృతి పార్టీకి బడుగు బలహీన వర్గాలకు తీరని లోటని నామ పేర్కొన్నారు. ఎమ్మెల్యే గా వైరా నియోజకవర్గంలో మదన్‌లాల్ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గుర్తుచేశారు. ఆయన ఎప్పుడు ప్రజల మధ్య ఉండే నాయకుడిగా పేరుగాంచారని ఎల్లప్పుడూ ప్రజలకు, పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉండేవారని తెలిపారు. నియోజకవర్గంలో సామాజిక న్యాయం కోసం ఎంతో పోరాడిన మదన్‌లాల్, గిరిజనుల సమస్యలపై ప్రత్యేకంగా శ్రద్ధ వహించారని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. చివరి దాకా పార్టీ పట్ల నిబద్ధతతో ఉన్నారని నామ తెలిపారు. మదన్ లాల్ మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు అనుచరులకు అభిమానులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని నామ అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నామ వెంట బిఆర్ఎస్ నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్ వైరా బిఆర్ఎస్ రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, దిశా కమిటీ మాజీ సభ్యులు మాజీ ఎంపిపి కట్టా కృష్ణార్జునరావు మాజీ ఎంపీపీ సామినేని హరి ప్రసాద్ వైరా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు మోరంపూడి ప్రసాదరావు గొడ్డేటి మాధవరావు బత్తుల శ్రీను వాకదాని కోటేశ్వరరావు ఏదునూరి శ్రీను పాల్వంచ రాజేష్, సరిపూడి గోపి సందేశ్ రేగళ్ల కృష్ణ ప్రసాద్ రాంబాబు నరేష్ ఉన్నారు.

# ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

## -టీడిపి పార్లమెంట్ అడాహాక్ కమిటీ సభ్యులు వడ్డెం విజయ్



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి ఈ నెల 28 న ఘనంగా నిర్వహించాలని ఆ పార్టీ పార్లమెంట్ అడాహాక్ కమిటీ సభ్యులు వడ్డెం విజయ్ పిలుపునిచ్చారు.ఖమ్మం నగరంలోని అన్ని డివిజన్లో ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా చేయాలని అన్నారు.ఈ నెల 27,28,29 తేదీల్లో కడపలో తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అలాగే యువ మంత్రి లోకేష్ బాబు నేతృత్వంలోతెలుగు వారి పండగ మహానాడు ఘనంగా జరుపుకుంటున్నామని దానిలో భాగంగా ఖమ్మం నగర కమిటీ పరిధిలోని అన్ని డివిజన్ లలోని కార్యకర్తలు ఆ మహనీయుని జయంతి ని ఘనంగా జరపుకోవాలని వారు కార్యకర్తలను కోరారు. పార్టీ జెండా ఎగురవేసి ఆ మహనీయునికి ఘన నివాళులుఅర్పించాలని కోరారు.

# వైరా మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ కి నివాళు లర్పించిన భూక్యా సురేష్ నాయక్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం కవిరాజ్ నగర్ నందు వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ గుండెపోటు తో మృతిచెందిన విషయం తెలుసుకొని వారి స్వగృహం నందు వారి భౌతికకాయాని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి వారి ఆత్మ కు శాంతి కలగాలని ఆ దేవున్ని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

# బెడిసికొట్టిన మోడియా హడావుడి

## సంపాదకీయం...

భారతీయ మీడియా దాదాపు మోడీయా గా మారిపోయిందన్న విమర్శ చాలా కాలంగా ఉంది కూడా. కీలక అంశాల్లో సైతం వాస్తవాల పరిశీలన, లోతైన అధ్యయనం లేకుండా కేవలం కేంద్ర పాలక పక్షమైన బిజెపి, ఆర్ఎస్ఎస్ లు చేసే ప్రచారాన్ని మోత మోగించడం బడా మీడియాకు పరిపాటిగా మారింది. ప్రధానమంత్రి మోడీ పైన, ఆయన మంత్రివర్గ సహచరుల పైన, ఆయనకు సన్నిహితులైన కార్పొరేట్ అధినేతలపైన వచ్చే ఆరోపణలను ముక్తసరిగా ముగించటం బిజెపి వ్యతిరేక లౌకిక, ప్రాంతీయ పార్టీలకు సంబంధించిన ప్రతి అంశం భూతద్దంలో చెప్పడం పరిపాటిగా మారింది. ఈ క్రమంలో అన్ని వ్యవస్థలను అపహాస్యం చేయడానికి కూడా బడా మీడియా వెనుకాడటం లేదు. కరోనా సమయంలో అయితే ఇది పరాకాష్టకు చేరింది. ప్రభుత్వానికి భజన చేసే మీడియాను నెత్తిన పెట్టుకోవడం ఒకటైతే విమర్శించే వారిని నిర్బంధాలపాలు చేయడం, నిషేధించడం, వేధింపులకు గురిచేయటం నిత్యకృత్యమైంది. న్యూస్ క్లిక్, వైర్ న్యూస్ లతో సహా అనేక ప్రాంతీయ మీడియాలు, నిర్భయంగా పని చేసే సంపాదకులు, జర్నలిస్టులు, రచయితలు, అధ్యాపకులు నిఘా నేత్రానికి అక్రమ కేసులకు గురికావాల్సి వచ్చింది.



రాజీవ్ గాంధీ హయాంలో బోఫోర్స్ కుంభకోణం వంటిది వస్తే నెలల తరబడి కథనాలు ఇచ్చిన మీడియా అతని కంపెనీ%ూ%అక్రమ విద్యుత్ ఒప్పందాల గురించి, అమెరికా సంస్థలు, అధికార వ్యవస్థల వివరాలు బయటపెట్టిన కేసుల లోతుపాతుల్లోకి పోకుండా పైపై వార్తలతో సరిపెట్టింది. అదే ఆంధ్రప్రదేశ్‌కు వస్తే ఇక్కడి వైసిపి, టిడిపి పరస్పరం తిట్టుకోడానికి తప్ప అసలు సమస్య వివరాల్లోకి పోకపోవడం, బలపరిచే మీడియా కూడా అలాగే వ్యవహరించడం చూస్తున్నాం. దేశం, రాష్ట్రాలకు సంబంధించిన ఈ కథలన్నీ అలా ఉంచితే ఇటీవల జరిగిన టెర్రరిస్ట్ హత్యాకాండ, భారత పాకిస్తాన్ సాయుధ సంఘర్షణ, నేపథ్యంలో భారతీయ మీడియా మరీ దారుణంగా తయారైంది. కాల్పుల విరమణ తర్వాత దేశంలోనే కాక అంతర్జాతీయంగా కూడా దాని పాత్రపై వివరమైన అధ్యయనాలు జరుగుతున్నాయి. సంచలన కథనాలు వెలువడుతున్నాయి.

### యుద్ధం కోసం బులపాటం

బాధ్యతా రాహిత్యంతో అవాస్తవాలను, అసత్యాలను ప్రచారంలో పెట్టిన తీరుకు ప్రపంచం విస్తుపోతున్నది. భస్మాసుర హస్తంలా ఇది చివరకు తనను సృష్టించిన నరేంద్ర మోడీ సర్కారుకే ఇరకాటంగా పరిణమించింది. మోడీకి ఈ మీడియానే అతి పెద్ద ప్రతికూలాంశంగా మారిందని అల్‌జజీర్ సమగ్ర కథనాలు, చర్చలు ప్రచారం చేసింది. న్యూయార్క్ టైమ్స్ ఈ విషయం పతాక శీర్షికతో ప్రచురించింది. దేశంలో కూడా వైర్ న్యూస్ వంటి వెబ్‌సైట్లు ఫోటోలు, కథనాలు ఇచ్చాయి. ఉద్రిక్తత తారాస్థాయికి చేరిన, యుద్ధ మేఘాలు అలుముకున్న, దాడులు జరుగుతున్న ఒక పూర్వ రంగంలో మీడియా ఎంత బాధ్యతా రహితంగా వ్యవహరించిందో తెలుసుకుంటే దిగ్భ్రాంతి కలుగుతుంది. కేవలం నాలుగు రోజుల పరాకాష్టల్లో సాగిన ఈ సాయుధ సంఘర్షణపై కథనాలు ఎలా నడిచాయో వాస్తవాలు ఏమిటో వెనక్కు తిరిగి చూసుకోవడం ఇప్పుడు అందరికీ సాధ్యమే. తెలుగుతో సహా ప్రాంతీయ మీడియా కూడా ఇదే వరవడిలో సాగింది కనుక ఎవరైనా ఈ అంశం స్వయంగా పరిశీలించవచ్చు. కాకపోతే జాతీయ మీడియాలో వచ్చిన వార్తలను తాము ప్రసారం చేశామని ప్రాంతీయ మీడియాలు సమర్థించుకునే ప్రయత్నం చేస్తున్నాయి. కానీ కోట్ల మంది ప్రజలు వీక్షించే ప్రాంతీయ మీడియా బాధ్యత కూడా తక్కువ కాదు. ఒక విధంగా సామాన్య ప్రజలను చేరేది అదే గనుక మరింత ఎక్కువ బాధ్యత కూడా ఉంటుంది.

### అసత్యాలపై రాజ్‌దీప్ క్షమాపణ

భారత్ పాకిస్తాన్ ఘర్షణపై మీడియా అనుసరించిన కథనాల శైలి బయటి దేశం మీదకాక స్వదేశం మీదనే దృష్టి పెట్టినట్లు సాగిందని విమర్శకుల విశ్లేషణ. అంటే దేశంలో వీక్షకులను సంచలన కథనాలతో ఆకట్టుకొని రేటింగ్ పెంచుకోవడం మతాలవారీ విద్వేషాలు పెంచి మైనార్టీలపై ద్వేషం రెచ్చగొట్టడం అనే రెండు లక్షణాలు ఇక్కడ కనిపిస్తాయి. సాధారణంగా సోషల్ మీడియానే ఇందుకు కారణమని చెప్పడం జరుగుతుంది. కానీ ఈ ఘర్షణ సమయంలో ప్రధాన మీడియా అన్నది కూడా ఇందుకు మినహాయింపు కాకపోవడం ఆందోళనకరం. ఆర్ణబ్ గోస్వామి రిపబ్లిక్ టీవీ వంటివి టీవీ స్టూడియోలను యుద్ధ రంగాలుగా మార్చేశాయి. తుపాకుల బొమ్మలు, ఆయుధాలు, చెట్లు నమూనాలతో మరింత ఉద్రిక్తతకు కారణమయ్యాయి. దాడులపై నిరాధారమైన కథనాలిచ్చాయి. ఇది ఎంతవరకు పోయింది? ఏ స్థాయిలో సాగింది? అంటే సీనియర్ సంపాదకుడైన రాజ్‌దీప్ సర్దేశారు ఆధారం లేని కొన్ని కథనాలు చెప్పినందుకు క్షమాపణలు చెప్పుకోవాల్సి వచ్చింది. ఆర్ణబ్ గోస్వామి అందుకు సిద్ధపడలేదు కానీ ఘోరంగా రెచ్చిపోయి వ్యవహరించారు. ఇక్కడ చెప్పుకోవాల్సింది ఏమంటే పాకిస్తాన్ మీడియా కూడా అందుకు ఏమాత్రం తీసిపోని విధంగా అసత్య కథనాలతో ఆవేశం పెంచడానికి పనిచేసింది. ఆ మీడియాని గనుక నమ్మినట్లయితే ఢిల్లీపై దాడి జరిగిందని భావించాల్సి వచ్చేది. ఆర్ణబ్ గోస్వామి కథనాల ప్రకారం 400 డ్రోన్లను భారత సైన్యం ఒక్క దెబ్బతో పేల్చివేసింది. పాకిస్తాన్‌లో సైనిక కుట్రే జరిగిపోయింది. దాడి కకావికలం చేసింది. ఐఎన్ఎస్ విక్రాంత్ బయల్దేరి కరాచీ రేవును ధ్వంసం చేసింది. ఇండియా న్యూస్ టీవీ కథనం ప్రకారం లాహోర్ ధ్వంసమైంది. ఎన్.డి టివి కథనం ప్రకారం ట్యాంకులు కూల్చివేయబడ్డాయి. 17 జె.ఎఫ్ విమానాలను, ఎఫ్ 16 విమానాలను పాకిస్తాన్ నుంచి భారత సైన్యం పట్టుకున్నదని ఇండియా టుడే కథనం ప్రసారం చేసింది. ఆజ్ తక్ చానల్‌లో అంజనా మిశ్రా, శ్వేతా కశ్యప్ ఆవేశపూరితమైన కథనాలు ఇవ్వటమే కాకుండా పాకిస్తాన్ సూసైడ్ దళాలు సైన్యంపై దాడికి కుట్ర పన్నాయని ప్రసారమైంది. ఎ.బి.పి, జీ న్యూస్ లు పాక్ సైనిక దళాల ప్రధాన అధికారి మునీర్‌ను తొలగించేసినట్టు ప్రసారం చేసింది. 450 మంది ప్రైవేట్ సైన్యం దాడి చేస్తున్నట్లుగా అజరు శర్మ కథనం ఇచ్చారు. ఉదాహరణలు చెప్పాలంటే స్థలాభావం అడ్డొస్తుంది. ఇలాంటి కథనాలతో రాజస్థాన్ సరిహద్దుల్లో ప్రజలు చాలా ఆందోళన చెందారని కూడా తర్వాత బయటకు వచ్చింది.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ మల్లారెడ్డి

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుగా నిరుపేదలకు ఇస్తానన్న ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలకు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అముదాల మల్లారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం చేర్యాల పార్టీ కార్యాలయం లో పార్టీ మండల కమిటి సభ్యులు నాగపూరి కనకయ్య అధ్యక్షతన జరిగిన మండల కమిటి సమావేశానికి మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక విషయంలో అధికార కాంగ్రెస్ పార్టీ తమ కార్యకర్తల పేర్లనే ఎంపిక చేస్తున్నారని గ్రామంలో పూర్తిగా నిరుపేదల ను గుర్తించి ఇండ్లు మంజూరు చేయాలని అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని, ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో చిత్తశుద్ధి లేదని, అధికారం చేపట్టి రెండవ సంవత్సరం కావస్తున్న ఎన్నికల ముందు ప్రకటించిన మ్యానిఫెస్టో లోని 420 వాగ్దానాలను ఇంతవరకు అమలు చేయడంలో చిత్తశుద్ధి చూపడం లేదని ఆయన అన్నారు. ప్రజలకు ఆశలు చూపి మభ్యపెట్టకుండా అర్హులైన పేద వారందరికీ ముందుగా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు వెంటనే ఇచ్చి ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండు చేశారు, ఈ లబ్ధిదారుల ఎంపికలో అవినీతికి తావు లేకుండా రాజకీయాల కతీతంగా లబ్ధిదారుల లిస్టును ఫైనల్ చేయకుంటే రాబోయే రోజుల్లో నిరుపేదలను ఏకం చేసి నిరుపేదలకు ఇండ్లు మంజూరయ్యేంతవరకు పోరాటాలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ప్రతి గ్రామంలో ఇండ్లు లేని రేషన్ కార్డులు లేని నిరుపేదలందరూ ఏకం కావాలని, కాంగ్రెస్ అధికార పార్టీ చేస్తున్న అవినీతిని అడ్డుకునేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తి రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, మండల కార్యదర్శి బండకింది అరుణ్, మండల కమిటి సభ్యులు నాగపూ రి కనకయ్య, గొర్రె శ్రీనివాస్, ఎండి కరీం, స్వర్గం శ్రీకాంత్, సుర్న తిరుపతి, దొండకాయల సంపత్, తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన వారందరికీ రాజీవ్ యువ వికాసం పథకం వచ్చేలా కృషి చేయాలి...!

## జనగామ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు దూడల సిద్ధయ్య గౌడ్...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

మంగళవారం రోజున జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జనగామ పట్టణ బీసీ సంక్షేమ సంఘం జనగామ పట్టణ అధ్యక్షులు జాయ మల్లేష్ కురుమ ఆధ్వర్యంలో... రాజీవ్ యువ వికాసం పథకంకి. ఎలాంటి షరతులు పెట్టకుండా పథకనీ అమలు చేయాలని... బి సి సంక్షేమ డెవలప్మెంట్ జిల్లా అధికారి బి.రవీందర్ కి కలసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనగామ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు దూడల సిద్దయ్య గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మపూరి శ్రీనివాస్ పాల్గొని...




మాట్లాడుతూ... రాజీవ్ యువ వికాసం కోసం అప్లికేషన్ చేసుకున్న వారందరికీ సివిల్ స్కోర్ తో సంబంధం లేకుండా పథకాన్ని అమలు చేయాలని బీసీ సంఘం తరఫున విజ్ఞప్తి చేస్తున్నా... రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క సివిల్ స్కోర్ తో సంబంధం లేకుండా పథకాన్ని అమలు చేయాలని చెప్పడం జరిగింది. కానీ రాజీవ్ యువ వికాసం కోసం దరఖాస్తు చేసుకున్న వారి అప్లికేషన్లు తీసుకొని అధికారులు బ్యాంకులోకి వెళ్లి సివిల్ స్కోర్ చెక్ చేస్తున్నట్టు బీసీ సంక్షేమ సంఘం దృష్టికి రావడం జరిగింది కావున సివిల్ స్కోర్ ప్రాధాన్యతతో సంబంధం లేకుండా పథకాన్ని అమలు చేసే విధంగా చూడాలని కోరడం జరుగుతుంది. అలాగే నిజమైన అర్హులను గుర్తించి రాజీవ్ యువ వికాస పథకం వర్తింపచేయాలని పైరసీలకు తావు లేకుండా చూడాలని కోరడం జరిగింది. అర్హులైన వారి జాబితాను ముందుగానే ప్రకటించాలని బీసీ సంక్షేమ సంఘం విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా రజక చైతన్య సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎదునూరి రవీందర్, మాజీ ఎంపీటీసీ సలేంద్ర శ్రీనివాస్ యాదవ్, గుజ్జుల మధు, దేవర సత్యనారాయణ , వికలాంగుల సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు మేకల సమ్మయ్య, వనమైన వెంకటేష్ గౌడ్, బత్తిని అశోక్ గౌడ్, పాలమాకుల జితేందర్, జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి తీరని లోటు

# మదన్ లాల్ మరణం యావత్ బంజారా

## -నివాళులర్పించిన లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాణోత్ భద్రు నాయక్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

బంజారాల ముద్దు బిడ్డ వైరా మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాణోత్ మదన్‌లాల్ మరణం యావత్ బంజారా సమాజానికి తీరని లోటని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాణోత్ భద్రు నాయక్ అన్నారు. మదన్ లాల్ మృతి చెందారని తెలియడంతో తాను తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని భద్రు తెలిపారు. మంగళవారం ఖమ్మం నగరంలోని కవిరాజ్ నగర్ లో ఉన్న మదన్ లాల్ ఇంటికి వెళ్లి ఆయన భౌతికకాయానికి సందర్శించి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లోకి వచ్చిన నాటి నుండి ప్రజా సమస్యల పై పోరాటం చేసిన నాయకుడు మదన్ లాల్ అన్నారు. గెలిచిన ఓడిన ప్రజల పక్షాన నిలబడ్డారని పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. రాజకీయాల్లో ఆయన పనితీరు అందరికీ ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. మదన్ లాల్ తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ నియోజకవర్గ ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని ఆయన మృతి బడుగు బలహీన వర్గాలకు తీరని లోటని పేర్కొన్నారు. ఎమ్మెల్యే గా వైరా నియోజకవర్గంలో మదన్‌లాల్ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని



గుర్తుచేశారు. ఆయన ఎప్పుడు ప్రజల మధ్య ఉండే నాయకుడిగా పేరుగాంచారని ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండేవారని అన్నారు. నియోజకవర్గంలో సామాజిక న్యాయం కోసం ఎంతో పోరాడిన మదన్ లాల్ గిరిజనుల సమస్యలపై ప్రత్యేకంగా శ్రద్ధ వహించారని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి అన్నారు. ఈ కార్యక్రమంలో వీర నారీమణుల ఆశయ సాధన సమితి నాయకులు లక్ష్మి జ్యోతి త్రివేణీ బహుజన జేఏసీ నాయకులు నాగేశ్వరరావు సంజీవరావు రవీందర్ నాయక్ వీరన్న నాయక్ శ్రీనివాస్ నాయక్ తదితరులు ఉన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

# అమ్మాయితో అలా అడ్డంగా దొరికిపోయాడు

అక్షిత ప్రతినిధి :

ఈ అర్ష్‌దీప్ సింగ్ ఓ అమ్మాయితో సోషల్ మీడియాలో చాట్ చేసిన వీడియో స్క్రీన్ షాట్ వీడియో వైరల్ అవుతుంది. అయితే ఈ వీడియో లీక్ సదరు యువతే బట్టబయలు చేసినట్లు తెలుస్తోంది. ఈ చాట్‌లో ఎలాంటి అసభ్యకరమైన మెసేజులు లేవు. కేవలం ఏం చేస్తున్నావ్ ? మీ ఇల్లు ఎక్కడ ? వంటి ప్రశ్నలు మాత్రమే అర్ష్‌దీప్ సింగ్ సదరు యువతిని అడిగాడు. దానికి ఆ అమ్మాయి సమాధానం చెప్పింది. అలాగే ఆ అమ్మాయి ఫోటో సూపర్ అంటూ అర్ష్‌దీప్ సింగ్ కూడా సింబల్ పెట్టాడు. ఈ చాట్‌కు సంబంధించి వీడియో నెట్టింటా వైరల్ అవుతోంది. అయితే, దీనిపై క్రికెటర్ ఇప్పటి వరకు ఎలాంటి స్పందన ఇవ్వలేదు.అయితే, సదరు యువతే ఈ చాట్‌కు సంబంధించిన స్క్రీన్ షాట్లు సోషల్ మీడియాలో పెట్టింది. ఇలా టీమిండియా పేసర్ అర్ష్‌దీప్ సింగ్ చాట్ చేసి మరీ కొత్త వివాదంలో చిక్కుకున్నాడు. ఇందులో కేవలం అర్ష్‌దీప్ సింగ్ ఆ అమ్మాయితో మాట్లాడటానికి మాత్రమే ప్రయత్నించాడు. సదరు యువతి ఆ చాట్ స్క్రీన్ షాట్లను సోషల్ మీడియా వేదికగా షేర్ చేసేసింది. ఈ వైరల్ వీడియోపై సోషల్ మీడియాలో భిన్న స్పందనలు వస్తున్నాయి. కొంత మంది అర్ష్‌దీప్ సింగ్‌ను విమర్శిస్తుండగా.. మరికొంతమంది అనవసరమైన ఈ విషయాలపై ఎందుకు దృష్టి అని వ్యాఖ్యలు చేస్తున్నారు. అంతేకాదు ఆ అమ్మాయి సోషల్ మీడియా వేదికగా అర్ష్‌దీప్ సింగ్‌తో చాట్ చేసిన స్క్రీన్ షాట్‌లను వీడియోను ఎందుకు షేర్ చేయాలి అనే ప్రశ్నలు కూడా తలెత్తుతున్నాయి. అయితే ఈ వీడియో లిక్‌పై అర్ష్‌దీప్ సింగ్ ఇప్పటివరకు ఎలాంటి స్పందన ఇవ్వలేదు. దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన కూడా ఆయనకు సంబంధించిన ప్రతినిధులు కూడా చేయలేదు. ఈ సీజన్లో అర్ష్‌దీప్ సింగ్ 12 మ్యాచుల్లో.. 11 ఇన్నింగ్స్ ఆడి.. 16 వికెట్లు పడగొట్టాడు. డెత్ ఓవర్లతో పాటు బంతి కూడా అద్భుతంగా రాణిస్తాడు అర్ష్‌దీప్ సింగ్ . పంజాబ్ కింగ్స్ తరఫున ప్రస్తుతం ఆడుతున్నాడు. అయితే ఈ చాట్ లీక్ అవ్వడంతో అర్ష్‌దీప్ సింగ్ తాజాగా ట్రెండింగ్ లో నిలిచారు. ప్రస్తుతం ఈ వీడియో ఇంస్టాగ్రామ్ వేదికతో పాటు స్నాప్ చాట్ లో కూడా వైరల్ అవుతుంది. పంజాబ్ కింగ్స్ జట్టులో ఎంతో కీలకంగా




ఉన్నాడు అర్ష్‌దీప్ సింగ్.




## ఆట



# ఆర్సీబీకి అత్యంత కీలకం

అక్షిత ప్రతినిధి :

65 రోజులుగా జరుగుతున్న ఐపీఎల్ 2025 చివరి దశలో ఇవాళ చివరి మ్యాచ్ లక్నో వేదికగా జరగనుంది. ఆర్సీబీ వర్సెస్ లక్నో సూపర్ జెయింట్స్ మధ్య జరగనున్న ఈ మ్యాచ్ ఆర్సీబీకు అత్యంత కీలకంగా మారింది. ఇప్పటికే ప్లే ఆఫ్‌కు చేరినప్పటికీ ఇవాళ గెలిస్తే టాప్ 2 లో చేరుతుంది. ప్రయోజనం పొందుతుంది. టాప్ 2లో చేరేందుకు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, విజయంతో సీజన్ ముగించేందుకు లక్నో సూపర్ జెయింట్స్ ఇవాళ తలపడనున్నాయి. ఐపీఎల్ 2025 సీజన్ 18లో ప్లే ఆఫ్ నాలుగు జట్లు ఎప్పుడో ఖరారైనా ఇవాల్టి మ్యాచ్‌కు ప్రాధాన్యత ఏర్పడింది. ఎందుకంటే ప్లే ఆఫ్‌లోని నాలుగు జట్లలో ఒకటైన ఆర్సీబీ టాప్ 2లో నిలిచేందుకు ఇదే చివరి అవకాశం. ప్రస్తుతం ఆర్సీబీ మూడో స్థానంలో ఉండగా ముంబై ఇండియన్స్ నాలుగో స్థానంలో ఉంది. 13 మ్యాచ్‌లు ఆడి 17 పాయింట్లతో ఉన్న ఆర్సీబీ చివరి మ్యాచ్ లక్నో సూపర్ జెయింట్స్‌పై గెలిస్తే 19 పాయింట్లతో గుజరాత్ టైటాన్స్‌ను వెనక్కి నెట్టి టాప్ 2లో చేరుతుంది. టాప్ 2లో చేరిన జట్లకు ప్రయోజనాలు ఉన్నాయి. క్వాలిఫయర్ 1 లో గెలిస్తే నేరుగా ఫైనల్ చేరుతుంది. ఒకవేళ ఓడినా వెనక్కి వెళ్లదు. ఫైనల్ చేరేందుకు మరో అవకాశం ఉంటుంది. అందుకే టాప్ 2 అనేది ఐపీఎల్‌లో చాలా కీలకం. ప్రస్తుతం టాప్ 2లో పంజాబ్ కింగ్ లెవెన్, గుజరాత్ టైటాన్స్ ఉన్నాయి. పంజాబ్ కింగ్స్ లెవెన్ 19 పాయింట్లతో అగ్రస్థానం కైవసం చేసుకుంది. ముంబైని తన చివరి మ్యాచ్‌లో ఓడించడం ద్వారా అగ్రస్థానంలోకి దూసుకెళ్లింది. ఇక గుజరాత్ టైటాన్స్ 18 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. ఇప్పుడు ఆర్సీబీ విజయం సాధిస్తే 19 పాయింట్లతో రెండో స్థానాన్ని ఆక్రమిస్తుంది. గుజరాత్ మూడో స్థానానికి పడిపోతుంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరులో ఓపెనర్లు ఫిల్ సాల్ట్, డేవిడ్‌లు రాణించాల్సిన అవసరం ఉంది.

# 99 వేల పైకి పుత్తడి..

## మళ్లీ బుసలుకొడుతున్న బంగారం మరో రూ.550 పెరిగిన తులం ధర

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

బంగారం ధరలు మళ్లీ ప్రియమవుతున్నాయి. ఆభరణాల వర్తకులు, రిటైలర్లు కొనుగోళ్లకు మొగ్గుచూపడంతో దేశ రాజధాని న్యూఢిల్లీలో పదిగ్రాముల పుత్తడి ధర మళ్లీ రూ.99 వేల పైకి చేరుకున్నది. గత శనివారంతో పోలిస్తే పుత్తడి ధర రూ.550 ఎగబాకి రూ.99,300 పలికింది. గడిచిన వారంలో బంగారం ధర రూ.3 వేలకు పైగా పెరిగినట్టు అయింది. అలాగే 99.5 శాతం స్వచ్ఛత కలిగిన గోల్డ్ ధర రూ.500 అధికమై రూ.98,800 పలికింది. బంగారంతోపాటు వెండి ధరలు కూడా పరుగులు పెట్టాయి.పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు ఊపందుకోవడంతో కిలో వెండి ఏకంగా రూ.1,170 ఎగబాకి రూ.1,00,370 పలికింది. అంతకుముందు ఇది రూ.99,200గా ఉన్నది. ఈయూ దేశాలపై విధించిన 50 శాతం టారిఫ్‌లను వాయిదావేస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయంతో అంతర్జాతీయ మార్కెట్లో గోల్డ్ ధర తగ్గుముఖం పట్టినప్పటికీ దేశీయంగా పెరిగిందని మెహతా ఈక్విటీస్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ రాహుల్ కలాంత్రి తెలిపారు. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 24.83 డాలర్లు తగ్గి 3,332.59 డాలర్ల వద్ద ట్రేడవుతున్నది.

## ఐదేండ్లలో 9 వేల డాలర్లకు ఔన్స్ ధర !

బంగారం బుసలుకొడుతున్నది. ఈ ఏడాదిలో రికార్డు స్థాయిలో దూసుకుపోయిన ధరలు భవిష్యత్తులో భారీగా పెరిగే అవకాశాలున్నాయని నివేదికలో వెల్లడిస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో స్వల్పకాలంలో ఔన్స్ గోల్డ్ ధర 4 వేల డాలర్ల నుంచి 5 వేల డాలర్లకు చేరుకునే అవకాశం ఉన్నదని 'గోల్డ్ వీ ట్రస్ట్ రిపోర్ట్ 2025' పేరుతో విడుదలైన నివేదిక వెల్లడించింది. ఇదే క్రమంలో వచ్చే ఐదేండ్లలో ఔన్స్ ధర 8,900 డాలర్లకు చేరుకోనున్నదని పేర్కొంది. మన కరెన్సీలో ఇంచుమించు రూ.2.5 లక్షల నుంచి రూ.3 లక్షల లోపు ఉండనున్నది. అప్పటి డాలర్-రుపీ కరెన్సీల ఆధారంగా ధరలు నిర్ణయించబడుతాయి.



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

## బిజినెస్..

# మళ్లీ 82 వేల పైకి సెన్సెక్స్

ముంబై, అక్షిత ప్రతినిధి :

దేశీయ స్టాక్ మార్కెట్ల లాభాలపరంపర కొనసాగుతున్నది. యూరోపియన్ దేశాలపై ప్రతీకార సుంకాల విధింపును అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జూలైకి వాయిదావేయడం, రుతుపవనాలు ముందస్తుగా కేరళను తాకడం మదుపరుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఫలితంగా వాహన, ఐటీ షేర్లకు మదుపరుల నుంచి మద్దతు లభించడం కూడా సూచీలకు కలిసొచ్చింది.ప్రారంభంలో 700 పాయింట్లకు పైగా లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరి వరకు అదే ట్రెండ్‌ను కొనసాగించింది. ఇంట్రాడేలో 771 పాయింట్లకు పైగా పెరిగిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ 82వేల మైలురాయిని మళ్లీ అధిగమించింది. చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 455.37 పాయింట్లు అందుకొని 82,176.45 వద్ద స్థిరపడింది.మరో సూచీ నిఫ్టీ సైతం 148 పాయింట్లు ఎగబాకి 25 వేలకు చేరుకున్నది. ఆటోమొబైల్ రంగ షేర్లతోపాటు తయారీ, ఐటీ రంగ షేర్లకు మదుపరుల నుంచి మద్దతు లభించింది. మహీంద్రా అండ్ మహీంద్రా షేరు అత్యధికంగా 2.17 శాతం పెరిగి టాప్ గెయినర్‌గా నిలిచింది. దీంతోపాటు హెచ్‌సీఎల్ టెక్నాలజీ, టాటా మోటర్స్, నెస్లె, ఐటీసీ, హెచ్‌యూఎల్, ఎల్అండ్‌టీ, టెక్ మహీంద్రా షేర్లు లాభాల్లో ముగిశాయి. కానీ, అల్ట్రాటెక్ సిమెంట్, పవర్‌గ్రిడ్, టాటా స్టీల్, కొటక్ మహీంద్రా బ్యాంక్ షేర్ల నష్టపోయాయి. రంగాలవారీగా చూస్తే వాహన రంగ సూచీ 1 శాతం అధికమవగా, ఐటీ, ఎఫ్ఎంసీజీ, ఇండస్ట్రియల్స్, క్యాపిటల్ గూడ్స్, టెక్నాలజీ, ఆయిల్ అండ్ గ్యాస్ రంగ సూచీలు లాభపడ్డాయి.



## కొమ్మూరిని కలిసిన మండల నాయకులు



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కి ఇటీవల కాలికి గాయమై హైదరాబాదులో విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా, మంగళవారం చేర్యాల మండలం నాయకుల బృందం కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ని కలిసి వారి యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. కొమ్మూరిని కలిసిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజ మల్లేశం, చేర్యాల మండల అధ్యక్షులు కొమ్ము రవి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాకేష్ కృష్ణన్, రాంపూర్ గ్రామ మాజీ సర్పంచ్ రంగు శివశంకర్ గౌడ్, నల్ల పోచమ్మ దేవస్థాన చైర్మన్ గూడేపు మహేష్, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బైరగోని భాను ప్రకాష్ గౌడ్, మండల యువజన నాయకులు ఆరుట్ల వినీత్ బాబు, మరియు తదితర నాయకులు ఉన్నారు.

## తీరంగా యాత్ర



**మిర్యాలగూడ మే 27 అక్షిత ప్రతినిధి :**

సింధూర్ ఆపరేషన్ విజయవంతం కావడంతో బిజెపి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం మిర్యాలగూడ పట్టణంలో తిరంగా యాత్ర నిర్వహించారు. జాతీయ జెండాలను చేత బూని పట్టణంలోని హనుమాన్ పేట ఫ్లై ఓవర్ నుండి తెలంగాణ చౌరస్తా, ఆర్టీసీ బస్టాండ్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ గుండా రాజీవ్ చౌక్ వరకు యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని నిర్మూలించడంలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, సైన్యం త్రివిధ దళాల పాత్ర గర్వంగా ఉందని అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, రష్యన్ డాక్టర్ త్రిమూరే లియోనోవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాసరావు, బంటు సైదులు, జిల్లా ఉపాధ్యక్షుడు రేపాల పురుషోత్తంరెడ్డి, కనపర్తి సత్యప్రసాద్, సజ్జల నాగిరెడ్డి, ఒకటో, రెండో పట్టణ, మండల అధ్యక్ష కార్యదర్శులు బంటు గిరి, పి.వెంకటరమణ, రవి, కె.వెంకటరమణ, మూల రాజిరెడ్డి, బంటు యాదగిరి, మండల సోములు, అశోక్, చరణ్, విశ్రాంత అధికారులు, సైనికులు పాల్గొన్నారు.

## 2 నుంచి 9 వరకు రాజీవ్ యువ వికాసం మంజూరు

### డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క వెల్లడి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రాజీవ్ యువవికాసంపై తెలంగాణ డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క సమావేశం నిర్వహించారు. జూన్ 2 నుంచి 9 వరకు రాజీవ్ యువ వికాసం మంజూరు పత్రాలు పంపిణీ చేయనున్నట్లు- భట్టి విక్రమార్క వెల్లడించారు. జూన్ 15 తర్వాత రాజీవ్ యువ వికాసం యూనిట్ల గ్రౌండింగ్ ఉంటుందని, అక్టోబర్ 2 నాటికి 5లక్షల మందికి



దశలవారీగా లబ్ధి చేకూరేలా ప్రణాళిక వేసినట్లు- తెలిపారు. తొలి విడతలో రూ.లక్షలోపు యూనిట్లకు ప్రొసీడింగ్స్ ఇవ్వాలని నిర్ణయించినట్లు- మంత్రి సీతక్క తెలిపారు. ఉపాధి అవకాశల కల్పన కోసం రాజీవ్ యువ వికాసం ద్వారా జూన్ 2న లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేయనున్నామని వెల్లడించారు. రూ. లక్ష లోపు యునిట్లకు మొదటి దశలో ప్రొసిడింగ్స్ ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించినట్లు- తెలిపారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సం సందర్భంగా రేవంత్ ప్రభుత్వం ఎంపి-కై-న లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందించనున్నట్లు- ప్రకటించారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ప్రభుత్వం తమదని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఒక వైపు ప్రభుత్వ ఉద్యోగాలను కల్పిస్తూనే.. మరో వైపు స్వయం ఉపాది అవకాశాలను కల్పిస్తున్నామన్నారు. మొదటి విడతలో రూ. లక్ష లోపు యునిట్లకు ప్రొసిడింగ్స్ ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించిందని, దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులంతా రాజీవ్ యువ వికాసాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. నిరుద్యోగుల పాలిట వరంగా రాజీవ్ యువ వికాసం నిలుస్తోందని, బడుగు బలహీన వర్గాలు, పేద యవత జీవితాల్లో రాజీవ్ యువ వికాసం వెలుగులు నింపనుందని వ్యాఖ్యానించారు.



# భూభారతి పేద రైతులకు చుట్టం

### ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలి

### జూన్ 3 నుంచి 20 వరకు మూడోదశ రెవెన్యూ సదస్సులు

### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో కొత్త టెక్నాలజీని వాడాలి

### అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

### ధాన్యం కొనుగోళ్లలో దుష్ప్రచారాలను ఎండగట్టాలి

### మంత్రులు, అధికారులతో సిఎం రేవంత్ వీడియో కాన్ఫరెన్స్



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

భూభారతి పేద రైతులకు చుట్టమని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. జూన్ 3 నుంచి 20 వరకు మూడో దశ రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రులు, అధికారులతో సిఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రులు, ఉన్నతాధికారులు, కలెక్టర్లు హాజరయ్యారు.



చేయొద్దు.. నిర్లక్ష్యం వహించొద్దు.. అవసరమైతే లోకల్ గోడౌన్స్ హైర్ చేయండి.. మిల్లర్లు, దళారులు రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈసారి 29 శాతం వర్షపాతం అధికంగా ఉంది.. సీజన్ ముందు రావడంతో వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలి.. రైతులకు విత్తనాలు, ఎరువులు సిద్ధంగా ఉన్నాయి.. పంటల వివరాలు, స్థానిక అవసరాలను గుర్తించి రైతులకు ఇబ్బంది కలుగకుండా చూడాలి.. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.. అవసరమైతే అలాంటి వారిపై పీడీ యాక్ట్ పెట్టండి.. నకిలీ విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించాలి.. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలి.. జిల్లాలవారిగా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని నియనించుకోండి.. భూభారతి పేద రైతులకు చుట్టం.. భూభారతిపై అవగాహన సదస్సులు నిర్వహించాలి..



ధాన్యం సేకరణ, ఇందిరమ్మ ఇళ్లు, భూభారతిపై ఈ సమీక్షలో చర్చించారు. ఇందిరమ్మ ఇళ్లకు మేస్త్రీ ఛార్జీలు, క్రషర్ ధరలను పర్యవేక్షించాలని సిఎం అన్నారు. మండలస్థాయిలో ధరల నియంత్రణ కమిటీ వేయాలని పేర్కొన్నారు. ఉచిత ఇసుక కూపన్లు సకాలంలో సరఫరా చేయాలని తెలిపారు. ఇటుక తయారీ, సెంట్రింగ్ యూనిట్ల ఏర్పాటుకు రుణాలు ఇవ్వాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రాక్టికల్ సమస్యలను గుర్తించి పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో కొత్త టెక్నాలజీని వాడాలని సూచించారు. 29, 30 తేదీల్లో ఇన్‌ఛార్జ్ మంత్రులు జిల్లాల్లో పర్యటించాలని ఆదేశించారు.ఈసారి 15 రోజుల ముందే రుతుపవనాలు వచ్చాయన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి అత్యధికంగా 64 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. ఇప్పటివరకు 90 శాతం ధాన్యం సేకరణ పూర్తయిందని ఈ సందర్భంగా అధికారులు, కలెక్టర్లను అభినందిస్తున్నానన్నారు. రుతుపవనాలు ముందుగా రావడంతో మిగతా ధాన్యం సేకరించడం ఇబ్బందిగా మారింది.. ధాన్యం కొనుగోలు చేసి ఇప్పటి వరకు రైతులకు రూ. 12184 కోట్లు- చెల్లించాం.. గతంలో ఎప్పుడూ లేని విధంగా ధాన్యం సేకరించిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తున్నామని తెలిపారు. చేసిన మంచి పనిని చెప్పుకోకపోవడం వల్లే చిన్న చిన్న సంఘటనలు ప్రచారంలోకి వస్తున్నాయి.. కొన్నిచోట్ల రాజకీయ ప్రేరేపిత సంఘటనలు జరుగుతున్నాయి.. అనారోగ్యంతో రైతు చనిపోతే ధాన్యం కొనుగోలు వల్లనే అని దుష్ప్రచారం చేశారు.. కలెక్టర్లు ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు వివరాలను వెల్లడించాలి.. కలెక్టర్లు ప్రో యాక్టివ్ గా ఉండాలి.. వైఫల్యాలు ఉంటే సరిదిద్దుకోవాలి.. తప్పుడు ప్రచారం చేస్తే వివరణ ఇవ్వండి.. చిన్న చిన్న సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కరించండి.. ఒక్క నిముషం వృధా భూభారతి చట్టాన్ని ప్రజలకు చేరువ చేయండి.. జూన్ 3 నుంచి 20 వరకు మూడో దశ రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు చాలా కీలకం.. క్షేత్రస్థాయిలో బాగా జరగాలంటే అది కలెక్టర్ల చేతిలోనే ఉంది.. మండలస్థాయిలో ధరల నియంత్రణ కమిటీ- వేయాలి.. మేస్త్రీ చార్జీలు, క్రషర్ ధరలను పర్యవేక్షించాలి.. ఉచిత ఇసుక కూపన్లు సకాలంలో సరఫరా చేయాలి.. ఇటు-క తయారీ, సెంట్రింగ్ యూనిట్స్ ఏర్పాటు-కు రుణాలు అందించండి..29, 30 తేదీల్లో జిల్లాల.. ఇంచార్జ్ మంత్రులు సంబంధిత జిల్లాల్లో పర్యటించాలి.. జూన్ 1 నాటికి పూర్తి నివేదిక అందించాలి.. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని జిల్లాల్లో ఘనంగా నిర్వహించాలని అన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# ఇదేం ట్విస్ట్.. మిస్ అయిన కన్నప్ప హార్డ్ డ్రైవ్

మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్పకి ఊహించని సమస్యలు ఎదురవుతున్నాయి. సినిమాని ఎప్పుడో రిలీజ్ చేయాలని అనుకున్నా కుదరక జూన్ 27న ప్రేక్షకుల ముందుకు తెచ్చే ప్లాన్ చేస్తున్నారు. చిత్రంలో అన్ని ఇండస్ట్రీలకి సంబంధించిన స్టార్స్ ఉండడంతో మూవీపై అందరిలో చాలా ఆసక్తి నెలకొంది. చిత్రంలో విష్ణు మంచుతో పాటు, ప్రభాస్, మోహన్ బాబు, మోహన్ లాల్, కాజల్ అగర్వాల్, అక్షయ్ కుమార్, ఐశ్వర్య రాజేష్, శరత్ కుమార్, బ్రహ్మానందం, మధుబాల, ముఖేష్ రిషి, కరుణాస్, యోగి బాబు, సప్తగిరి, రఘు బాబు, , దేవరాజ్, మంచు అవ్రామ్, అర్పిత్ రంకా , విష్ణు కూతుళ్లు ఇలా చాలా మంది స్టార్స్ ఈ ప్రాజెక్టులో భాగమయ్యారు. తెలుగుతో పాటు హిందీ, మలయాళం, కన్నడ, తమిళ్.. ఇలా పలు ప్రాంతీయ భాషల్లో కన్నప్ప సినిమాని భారీ ఎత్తున విడుదల చేయబోతున్నారు.ప్రస్తుతం కన్నప్ప సినిమా ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి. మరి కొద్ది రోజులలో విడుదల కానున్న ఈ సినిమా హార్డ్‌డ్రైవ్ మిస్ అయింది. కన్నప్ప మూవీకి సంబంధించిన విలువైన సమాచారంతో కూడిన హార్డ్ డ్రైవ్ మాయమైనట్లు ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. కోకాపేటకు చెందిన రెడ్డి విజయ్‌కుమార్ ట్వంటీఫోర్ ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ ప్రైవేట్ లిమిటెడ్‌లో ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ గా ఉన్నారు. అయితే కన్నప్ప సినిమా కంటెంట్ ఉన్న హార్డ్ డ్రైవ్‌ను ముంబైలోని హెచ్‌ఐవీఈ స్టూడియోస్ ఇటీవల కొరియర్ ద్వారా ఫిలింనగర్‌లోని విజయ్ కుమార్ కార్యాలయానికి పంపింది.





# అక్కినేని అఖిల్ పెళ్లికి వేళాయే.. ముహూర్తం ఎప్పుడంటే..!

అక్కినేని మూడో తరం హీరోలు నాగ చైతన్య, అఖిల్ ఇప్పుడిప్పుడే కెరీర్‌లో గాడిన పడుతున్నారు. నాగ చైతన్య తండేల్ చిత్రం పెద్ద హిట్ కాగా, అఖిల్ కూడా తన తదుపరి సినిమాతో భారీ హిట్ కొట్టడం ఖాయం అనే టాక్ వినిపిస్తుంది. కెరీర్ విషయం కాసేపు పక్కన వెడితే వీరి పర్సనల్ లైఫ్ కాస్త డిస్టబ్ అయింది. నాగ చైతన్య.. సమంతని ప్రేమించి పెళ్లి చేసుకున్నా కొద్ది రోజుల తర్వాత వారిద్దరు విడిపోయారు. ఇక అఖిల్%ౌ% శ్రేయా భూపాల్‌తో నిశ్చితార్థం చేసుకున్నా ఆ రిలేషన్ పెళ్లి వరకు వెళ్లలేదు. అయితే నాగార్జున పెద్ద కుమారుడు నాగచైతన్య 2024 డిసెంబర్ లో నటి శోభిత ధూళిపాళను వివాహం చేసుకున్నారు. ప్రస్తుతం ఈ జంట సంతోషంగానే ఉంది.ఇక అఖిల్ కూడా పెళ్లి పీటలు ఎక్కబోతున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. ప్రముఖ వ్యాపారవేత్త జుల్ఫీ రవ్‌డ్జీ కుమార్తె జైనబ్‌తో అఖిల్ నిశ్చితార్థం చేసుకున్న విషయం తెలిసిందే. గత సంవత్సరం నవంబర్ 26న వీరి నిశ్చితార్థం జరగగా, అందుకు సంబంధించిన ఫొటోలని నాగార్జున తన సోషల్ మీడియాలో షేర్ చేశాడు. ఇక నిశ్చితార్థం తర్వాత ఈ జంట పలుమార్లు ఎయిర్‌పోర్ట్‌లో కనిపించారు. సరదాగా వెకేషన్స్‌కి వెళుతూ ఫుల్‌గా ఎంజాయ్ చేస్తున్నారు. ఇక అక్కినేని అఖిల్ వివాహం ఖరారైనట్లు తెలుస్తోంది. జూన్ 6న ఆయన పెళ్లి జరగబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీనిపై అధికారిక ప్రకటన అయితే రావలసి ఉంది. ప్రస్తుతం పెళ్లి ఏర్పాట్లు జరుగుతున్నాయని అంటున్నారు.



# ఫైనల్ కట్ చూశాను.. అదిరిపోయింది

'ప్రేక్షకులకు అద్భుతమైన ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే సినిమా ఇది. ఒక మంచి సినిమాలో నటించామనే తృప్తి మా అందరిలో ఉంది. ఇష్టంతో కష్టపడి ఈ సినిమా చేశాం. దర్శకుడు విజయ్ కనకమేడల హార్డ్‌వర్క్ ప్రతి ఫ్రేమ్‌లో కనిపిస్తుంది. రీసెంట్‌గా ఫైనల్ కట్ చూశాను. అదిరిపోయింది. మే 30 మనందరికీ పెద్ద పండుగ. సక్సెస్‌మీట్‌లో కలుద్దాం.' అని హీరో బెల్లంకొండ సాయిశ్రీనివాస్ అన్నారు. ఆయన, మంచు మనోజ్, నారా రోహిత్ హీరోలుగా రూపొందిన మోస్ట్ అవైటెడ్ యాక్షన్ థ్రిల్లర్ 'భైరవం'. విజయ్ కనకమేడల దర్శకుడు. కె.కె.రాధామోహన్ నిర్మాత. ఈ నెల 30న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో బెల్లంకొండ సాయిశ్రీనివాస్ మాట్లాడారు. అగ్ర నిర్మాత బెల్లంకొండ సురేష్, అగ్ర దర్శకులు సంపత్‌నంది, అనిల్ రావిపూడి ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసి చిత్ర యూనిట్‌కి శుభాకాంక్షలు అందించారు.



# రెండోమారు తెలంగాణ ఆడపడుచుగా?

'మహానటి' సావిత్రిగా శిఖర సమానమైన అభినయాన్ని ప్రదర్శించిన కీర్తిసురేష్.. 'సర్కారువారి పాట'లో కళావతిగా యువతరం కంటికి కునుకు లేకుండా చేశారు. నటిగా ఈ పొంతన లేని కోణాలు ఆమెను నిజంగానే మహానటిని చేశాయి. ప్రస్తుతం అటు సినిమాలు, ఇటు వెబ్ సిరీస్‌లు అంటూ క్షణం తీరిక లేకుండా కెరీర్ సాగిస్తున్నారు కీర్తి సురేశ్. చెన్నయ్ టూ ముంబై వయా హైదరాబాద్.. ఇది ప్రస్తుతం కీర్తి సురేశ్ పరిస్థితి. 'అక్క' అనే వెబ్ సిరీస్‌తో పాటు, తమిళంలో 'రివాల్వర్ రీటా' అనే సినిమా కూడా చేస్తున్నారు.ఇక తెలుగులో 'బలగం'ఫేం వేణు యల్దెండి దర్శకత్వంలో రూపొందనున్న 'ఎల్లమ్మ'లో టైటిల్ రోల్ కీర్తి సురేషే అని ఫిల్మ్ సర్కిల్స్‌లో వార్త బలంగా వినిపిస్తున్నది. ఇప్పటికే 'దసరా' సినిమాలో తెలంగాణ మహిళగా అద్భుతంగా నటించారు కీర్తి. ఇప్పుడు 'ఎల్లమ్మ'గా ఆమె ఖరారైన మాట నిజమైతే.. రెండోసారి తెలంగాణ పడుచుగా కనిపిస్తారన్నమాట. వేణు యల్దెండి దర్శకత్వం వహించనున్న ఈ చిత్రం తెలంగాణ సంస్కృతి, నమ్మకాల నేపథ్యంలో సాగుతుందని తెలుస్తున్నది.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత...!
## ఎస్సై ఎస్.కె హమీద్...!!



**జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**

మండలంలోని సదాశివపేట వాగు నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ను పట్టుకున్నట్లు ఎస్సై ఎస్.కె హమీద్ తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన కర్రె సతీష్ కు చెందిన ట్రాక్టర్... ఎటువంటి అనుమతులు లేకుండా నడుపుతుండడంతో... పెట్రోలింగ్లో భాగంగా పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఇకపై ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్సై ఎస్.కె హమీద్ తెలిపారు.

## పేద ప్రజలకు అందని ఇందిరమ్మ ఇండ్లు

- ప్రభుత్వ లక్ష్యాలకు దూరంగా ఇందిరమ్మ ఇండ్ల జాబితా
- పూర్తిగా రాజకీయ కోణంలోనే ఇందిరమ్మ ఇండ్ల జాబితా
- బిజెపి మండల అధ్యక్షులు దాచేపల్లి నరసింహ



**నాంపల్లి, అక్షిత న్యూస్:**

ఎమ్మెల్యే ఆదేశాలు పక్కకుపెట్టిసొంత ఏజెండాతో స్థానిక నాయకులు జాబితాను రహస్యంగా ఉంచిన మండల అధికారి మండల వ్యాప్తంగా చర్చఅన్ని గ్రామాలలో గ్రామ సభల ఆధారంగా అసలైన నిరుపేదలకి ఇండ్లు కేటాహించాలిఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం అర్హులైన నిరుపేదలకు అందకుండా ప్రభుత్వ లక్ష్యాలకు దూరంగా పూర్తిగా రాజకీయ కోణంలోకి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక జరిగిందని బిజెపి నాంపల్లి మండల అధ్యక్షులు దాచేపల్లి నర్సింహా అన్నారు. శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సూచనలు సైతం తుంగలో తొక్కుతూ లోకల్ లీడర్ లు సొంతంగా ఏంపిక జరిగిందన్నారు.నాంపల్లి మండలంలో పూర్తిగా అన్ని గ్రామాలలో రాజకీయ కోణంలో లబ్ధిదారుల ఏంపిక జరిగిందన్నారు.ఇటీవల ప్రతి గ్రామంలో అధికారులు నమామాత్రంగా సర్వే నిర్వహించి ఆమోద ముద్ర వేశారు.ఇటీవల జాబితాలో వచ్చిన లబ్ధిదారుల పేర్లను మార్చినట్టు సమాచారం.మండల అధికారి కూడా ఇందిరమ్మ ఇండ్ల జాబితాను రహస్యంగా ఉంచడం వెనుక మండల వ్యాప్తంగా తీవ్రంగా చర్చ జరుగుతుందన్నారు.ఇప్పటికైనా అధికారులను అదిశించి గ్రామ సభలు నిర్వహించి అసలైన నిరుపేదలకు ఇండ్లు లేనివారికి కేటాహించాలని, డిమాండ్ చేశారు.లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ అధ్యర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకి శ్రీకారం చూడదమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్, ఓ బి సి మోర్చా అధ్యక్షులు పంగ ఈశ్వర్, బీజేవైఎం నాయకులు తిప్పని శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

## జనగామ వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం రైతులకు ఎంతో ఉపయోగపడింది...!

**మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్...!!**

**ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యంకు మూడు రోజుల్లో రైతుల ఖాతాలో జామ...!!!**

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున... ప్రభుత్వం ధాన్యం కొనుగోలు ప్రక్రియలో భాగంగా జనగామ వ్యవసాయ మార్కెట్ పత్తి యార్డు లో... ఉన్న చిటకోడూరు ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో... మంగళవారం రోజు చివరి లారీ ద్వారా ధాన్యం రైస్ మిల్లుకు తరలించడం జరిగింది. జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ ఒక ప్రకటన విడుదల చేశారు. అదేవిధంగా వారు తెలిపిన వివరాల ప్రకారం జనగామ వ్యవసాయ మార్కెట్ పత్తి యార్డు లో నేటీ వరకు 152 లారీలు ,95434 బస్తాలు మిల్లు కు తరలించడం జరిగింది, కొనుగోలు కేంద్రం కి 628 మంది రైతులు ధాన్యం తీసుకు వచ్చారు,దీంట్లో సన్నాలు పండించిన రైతులు 56 మంది, 4101 బస్తాలు ,మొత్తం 38,173.60 కిలోల ధాన్యం తరలించడం జరిగింది, రైతులు తమ ధాన్యం విక్రయించారు.అదేవిధంగా జనగామ మార్కెట్ పరిదిలో ఉన్న గ్రామాలలో రైతులకు ఎక్కడ ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలు సందర్శించి, నిర్వాహకులకు ,రైతులకు పలు సూచనలు ఇచ్చి కొనుగోలు ప్రక్రియను పరిశీలించి వేగంగా కొనుగోలు చేయడం జరిగింది అని తెలిపారు.అదేవిధంగా రైతులు పండించిన సన్నాలకు బోనస్ వారి ఖాతాలో ప్రభుత్వం డబ్బులు జామ చేయడం జరుగుతుంది అని అన్నారు. రైతులు పండించిన చివరి గింజ కూడా ప్రభుత్వం తరుపున కొనుగోలు చేస్తామని అన్నారు. మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్ ఐకెపి నిర్వాహకులకు, ప్రభుత్వ అధికారులకు, రైతులకు, గ్రామాలలో సహకరించిన ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, మహిళలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మీడియా అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు శిక్షణ తరగతులు

### జూన్ 9, 10 తేదీలలో రెండు రోజుల శిక్షణ మేడ్చల్ జిల్లా జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలి విజ్ఞప్తి చేసిన జిల్లా కమిటీ

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**




మేడ్చల్ జిల్లా జర్నలిస్టులకు తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా శాఖ కోరింది. ఈ మేరకు మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డికి సంఘం జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు, కార్యదర్శి వెంకట్రాంరెడ్డిలు వినతిపత్రం అందజేశారు. జూన్ 9, 10 వ తేదీలలో శిక్షణ తరగతులు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని 50 మంది జర్నలిస్టులకు నాంపల్లిలోని మీడియా అకాడమీ భవనంలో శిక్షణా తరగతులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. రెండు రోజులపాటు ఉదయం నుంచి సాయంత్రం వరకు పలువురు ప్రొఫెసర్లతో, సీనియర్ జర్నలిస్టులతో తరగతులు జరుగుతాయని అన్నారు. ఉదయం బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్నం భోజనాలను మీడియా అకాడమీ ఏర్పాటు చేస్తుందని స్పష్టం చేశారు. రెండు రోజులు శిక్షణ పొందిన వారికి మీడియాకాడమీ ఆధ్వర్యంలో సర్టిఫికెట్లను కూడా అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి అధ్యక్షులు ఎంఏ కరీం, ఉప్పల్ నియోజకవర్గం యూనియన్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు తిరుపతి రెడ్డి, నరోత్తం రెడ్డిలు పాల్గొన్నారు.

# నాటని చెట్లకు హడావిడిగా బిల్లు





### ఎవెన్యూ ప్లాంటేషన్ జరగనే లేదు !
### రూ 70 లక్షలు ఎలా చెల్లించారు ?
### మిర్యాలగూడ మున్సిపాలిటీలో అధికారుల ఇష్టారాజ్యమా?
### మాజీ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్

**మిర్యాలగూడ, మే 27 అక్షిత ప్రతినిధి :**



నాటని చెట్లకు హడావిడిగా బిల్లు ఎలా చెల్లించారు. ఎవెన్యూ ప్లాంటేషన్ జరగనే లేదని మాజీ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ ప్రశ్నించారు. స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ బైపాస్ రోడ్ లో అవెన్యూ ప్లాంటేషన్ పేరిట లక్షల రూపాయలు నిధులు స్వాహా చేసారని రూ 70 లక్షలు ఎలా చెల్లించారని ఆరోపించారు.మిర్యాలగూడ మున్సిపాలిటీలో అధికారుల ఇష్టా రాజ్యమా? అని ప్రశ్నించారు. 2023లో బైపాస్ రోడ్డు వెంట చెట్లు నాటేందుకు మూడు నెలల చెట్లు నాటడం పూర్తి చేయాలని టెండర్లు పిలిచారని నాటి నుండి ఇప్పటివరకు బైపాస్ వెంట ఎలాంటి చెట్లను నాటలేదని 2023 లో పిలిచిన టెండర్లకు మున్సిపల్ కాంట్రాక్టు చట్టాలను పక్కదారి పట్టించి ఇప్పుడు మున్సిపల్ అధికారులు హడావుడిగా బిల్లు చేసి 70 లక్షల విడుదల చేసారని ఆయన ఆరోపించారు. మున్సిపల్ నిబంధనలన్నీ అధికారులకు అనుగుణంగా మార్చుకొని ఇష్టారాజ్యం వ్యవహరిస్తున్నారన్నారు.సదరు కాంట్రాక్టర్ సరిగా పనిచేయకపోవడముతో అప్పుడు ఉన్న మున్సిపల్ కమీషనర్, మున్సిపల్ ఇంజనీర్,మున్సిపల్ ఏ ఈ బిల్ రికార్డు చేయలేదని వివరించారు. 2023వ సంవత్సరం లో శాసనసభ ఎన్నికలు జరగడం రేవంతరెడ్డి నాయకత్వం లో కొత్త ప్రభుత్వం ఏర్పాటు అయిందని,ఫిబ్రవరి నెలలో అప్పుడు ఉన్నమున్సిపల్ కమీషనర్ మున్సిపల్ ఇంజనీర్ మున్సిపల్ ఏఈ లు బదిలీ అయ్యారు, అనంతరం కొత్తగా వచ్చిన కమీషనర్ మున్సిపల్ ఇంజనీర్ ఏ ఈలు వచ్చిన తర్వాత కూడా కాంట్రాక్టర్ చెట్టులు పెట్టలేదని బైపాస్ రోడ్ లో ఒక్క చెట్టు కుడా ఈ కాంట్రాక్టర్ నాటలేదన్నారు. అయినప్పటికీ ప్రస్తుతకమీషనర్ , మున్సిపల్ ఇంజనీర్,ఏ ఈ లు హడావిడిగా బిల్స్ రికార్డు చేసి చెక్ ఇచ్చారని తాను మున్సిపల్ చైర్మన్ గా ఉన్న సమయంలో పని చేయలేదన్నారు. ఈ విధంగా చేయని పనులకు బిల్లులు మంజూరు చేయడం అనేది మిర్యాలగూడ మున్సిపాలిటీ లో ఏనాడు కుడా ఇలా జరగలేదని, బైపాస్ అవెన్యూ ప్లాంటేషన్ విషయంలో విజిలేన్స్ ఎంక్వయిరీ చేయవల్చిందిగా స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి,జిల్లా కలెక్టర్ ని కోరానన్నారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

మరో పోరాటానికి కమ్యూనిస్టులు సన్నద్ధం కావాలి..!




వార్త 8లో




www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

బుధవారం, 28 మే 2025 పేజీలు : 8


# కేంద్ర పథకాలు అర్హులకు చేరాలి

కేంద్ర ప్రభుత్వం నిధులతో అమలు చేస్తున్న పథకాలపై విస్తృత అవగాహన కలిగించాలి

దిశ సమావేశంలో మహబూబ్ నగర్ ఎం.పి.శ్రీమతి డి.కె.అరుణ



వార్త 2లో



## దీర్ఘకాలిక రుణం చెక్కులు అందజేత

వార్త 8లో



## కూలీలు వందరోజుల పని దినాలను సద్వినియోగం చేసుకోవాలి:ఎంపీడీవో

వార్త 8లో



## ఎరువుల దుకాణాల తనిఖీ

వార్త 2లో

## విద్యుత్ సామాగ్రి పంపిణీ చేయాలి

విద్యుత్ డివిజన్ కార్యాలయం ముందు ధర్నా



వార్త 2లో



## మార్కెట్ కమిటీని సందర్శించిన రాష్ట్ర మార్కెటింగ్ శాఖ సంచాలకులు జి లక్ష్మీబాయి

వార్త 8లో

# కేంద్ర పథకాలు అర్హులకు చేరాలి

## కేంద్ర ప్రభుత్వం నిధులతో అమలు చేస్తున్న పథకాలపై విస్తృత అవగాహన కలిగించాలి

## దిశ సమావేశంలో మహబూబ్ నగర్ ఎం.పి.శ్రీమతి డి.కె.అరుణ



**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :**

కేంద్ర ప్రభుత్వం నిధులతో వివిధ శాఖల అమలు చేస్తున్న అభివృద్ధి పనులు,పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన లబ్ధిదారులకు చేరే విధంగా అధికారులు సక్రమంగా అమలు చేయాలని మహబూబ్ నగర్ ఎం పి., దిశ చైర్ పర్సన్ శ్రీమతి డి కే.అరుణ అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్) లో జిల్లా అభివృద్ధి,పర్యవేక్షణ కమిటీ(దిశ) ఎం.పి.శ్రీమతి డి.కె అరుణ అధ్యక్షతన నిర్వహించి జిల్లాలో కేంద్రం అమలు చేస్తున్న వివిధ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలు సమీక్షించారు. కేంద్రం ప్రభుత్వం నిధులతో రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులతో వివిధ పథకాలు ఎటువంటి లోపాలు లేకుండా నిరుపేదలకు, సన్న,చిన్న కారు రైతులకు ప్రయోజనం కలిగేలా పర్యవేక్షించి పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు..ఈ సమావేశం వ్యవసాయ శాఖ,వైద్య ఆరోగ్య శాఖ,మార్కెటింగ్, విద్యాశాఖ, విధ్య సంక్షేమం,మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ,పౌర సరఫరాల శాఖ, పశు సంవర్ధక శాఖ,అటవీ శాఖ,విద్యుత్ శాఖ,మహిళా శిశు సంక్షేమం,గిరిజన అభివృద్ధి శాఖల ద్వారా అమలు చేస్తున్న వివిధ పథకాలు సమావేశంలో సమీక్షించారు రాష్ట్రీయ కృషి వికాస్ యోజన ద్వారా వ్యవసాయ యంత్రీకీకరణ పరికరాలు 50 శాతం సబ్సిడీ పై పంపిణీ చేయుటకు 252 యూనిట్ లకు 72 లక్షల 20 వేల రూ.లు నిధులు కేటాయించినట్లు జిల్లా వ్యవసాయ అధికారి వివరించారు.ఇందులో 13 రకాల వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు ఉన్నట్లు ఆయన తెలిపారు ఇందులో జనరల్ కేటగిరికి 53,65,548,ఎస్.సి. 11,05,852,ఎస్.టి.కి 6,48,700 రూ.లు కేటాయింపు చేశారని తెలిపారు.ఈ పథకం కింద రైతులను ఏ విధంగా ఎంపిక చేస్తారని ఎం.పి. అడిగారు. దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు వ్యవసాయ అధికారి వివరించారు. ఎం.పి.డి కె.అరుణ మాట్లాడుతూ పథకం పై అర్హులైన లబ్దిదారులను ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఎటువంటి రాజకీయ జోక్యం, ఒత్తిడులు లేకుండా ఎంపిక చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ మండల స్థాయిలో,జిల్లా స్థాయిలో ఎంపిక కమిటీ లు ఏర్పాటు చేయాలని,మండల స్థాయిలో పరిశీలన తర్వాత జిల్లా కమిటీకి ఎంపిక కు పంపాలని ఆదేశించారు. సరఫరా చేయడం జరుగుతుంది. ఈ పథకం కింద అర్హులైన పేదలకు లబ్ధి కలగాలని అన్నారు. రాజకీయ జోక్యం లేకుండా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుసరించి మండల కమిటీలను ఏర్పాటు చేసి దరఖాస్తులు పరిశీలన చేసి జిల్లా స్థాయి కమిటీకి ఎంపికకు పంపాలని అన్నారు. మండలం వారీ జాబితా పంపించాలని అన్నారు జాతీయ అయిల్ సీడ్ మిషన్ కార్యక్రమం కింద వంట నూనెల ఉత్పత్తికి 2025-26 నుండి వేరు శెనగ సాగుకు కేంద్రం ప్రభుత్వం అమలు చేస్తుందని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు. వంట నూనెల దిగుమతులను తగ్గించి,విదేశీ మారక ద్రవ్యం ఆదా చేసి దేశీయంగా వంట నూనెల ఉత్పత్తికి ఈ కార్యక్రమం అమలు చేస్తుందని అన్నారు జిల్లాలో 1250 ఎకరాల్లో 3 సంవత్సరాలు పాటు రైతు ఉత్పత్తి సంఘాల ద్వారా వేరు శెనగ సాగు చేయటానికి రెండు సంస్థల్లను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపి డి.కె.అరుణ మాట్లాడుతూ జిల్లాలో వరి తర్వాత ఎక్కువగా పత్తి సాగు చేస్తారని,ప్రత్యామ్నాయ పంటల సాగు కింద భూ సారం పెరిగేందుకు డిమాండ్ ఉన్న వేరు శెనగ పంట ద్వారా పల్లి నూనె ఉత్పత్తికి ప్రాధాన్యం ఇచ్చి ప్రోత్సహించాలని అన్నారు.వ్యవసాయ రంగంలో నూతన ధోరణులు, సాగు యాజమాన్య పద్ధతులు గురించి రైతులకు అవగాహన సదస్సులు ద్వారా అవగాహన కలిగించాలని వ్యవసాయ అధికారికి సూచించారు. వర్షాకాలం లో తగిన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి అన్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెలాఖరు వరకు వర్షా కాలం లో వచ్చే వ్యాధుల నియంత్రణకు పెద్ద ఎత్తున పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఇందులో బాగంగా చెత్త తొలగించడం,మురుగు నీరు నిల్వ లేకుండా డ్రైన్ లు,మంచి నీటి సోర్స్ వద్ద నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. క్యాన్సర్ వ్యాధి నివారణకు ముందుగానే గుర్తించి వైద్యచికిత్స అందించేందుకు క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు ల పై విస్తృత ప్రచారం గావించి పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ముఖ్యంగా ప్రతి 15 రోజుల కొక సారి గ్రామ మహిళా సంఘాల సమావేశంలో డి.అర్.డి. ఏ సమన్వయంతో మెడికల్ ఆఫీసర్,ఆశా, ఏ.ఎన్.ఎం.లు అవగాహన కలిగించి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించే తగు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగేలా సి.సెక్షన్ తగ్గించేలా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజన పథకం,సమగ్ర శిక్ష కార్యక్రమాలు సమీక్షించారు. జిల్లాలో యాసంగి ధాన్యం సేకరణ సమీక్షించారు ధాన్యం సేకరణ సాఫీ గా నిర్వహించాలని,ధాన్యం సేకరణలో మహిళా సంఘాలకు వచ్చే కమిషన్ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ కింద గుడ్లు, పాలు, మాంసం ఉత్పత్తి పెంచేందుకు 50 శాతం సబ్సిడీ తో కోటి రూ. ల వరకు బ్యాంక్ రుణం మంజూరు చేస్తున్నట్లు పశు సంవర్ధక శాఖ అధికారి తెలిపారు. ఇందుకు 108 మంది దరఖాస్తు చేసుకోగా కేవలం 7 మందికి మాత్రమే మొదటి విడత రుణం మంజూరు చేసినట్లు వివరించారు. గ్రామీణ ప్రాంతాలలో గొర్రెల పెంపకం జీవనాధారం కలిగిన వారికి 20 లక్షల మేర చిన్న యూనిట్ గా తీసుకొని లబ్ధి చేకూరే విధంగా బ్యాంకర్ లు రుణ సహాయం అందించాలని ఎం.పి.సూచించారు.వెటర్నరీ డాక్టర్ లకు మండల వారీగా టార్గెట్ నిర్దేశించి అమలు చేయాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారికి సూచించారు. అటవీ శాఖ జింకల పార్క్ అభివృద్ధికి ప్రత్యేక ప్రాజెక్ట్ రూపొందించి సి.ఎస్.అర్.నిధులతో అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. పి.ఎం.సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన స్కీంను బాగా విస్తృతం గా ప్రచారం గావించాలని అన్నారు నివాస రంగంలో రూఫ్ టాప్ సోలార్ అమర్చాలని లక్ష్యంతో రూపొందించినట్లు తెలిపారు. ఈ పథకం సెంట్రల్ ఫైనాన్షియల్ అసిస్టెన్స్ 60 శాతం ఒక్క కిలో వాట్ 30 వేల రూ.లు 2 కిలో వాట్ల వరకు సోలార్ రూఫ్ టాప్ కు అమర్చేందుకు అందిస్తోందని అన్నారు.అదనపు ఒక్కో కిలో వాట్ కు 40 శాతం 18 వేల రూ.లు 3 కిలో వాట్ ల వరకు అందిస్తుందని తెలిపారు ఈ పథకంపై గేటెడ్ కమ్యునిటీ లో సోలార్ రూఫ్ టాఫ్ అమర్చెందుకు బాగా అవగాహన కలిగించాలని, తద్వారా ఉచితంగా విద్యుత్ ఉత్పత్తి అయి విద్యుత్ పై ఆదా అవుతుందని అన్నారు. జిల్లాలో మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న వర్కింగ్ మహిళా హాస్టల్ లో అన్ని వసతులు కల్పించి ఎక్కువ సంఖ్యలో వర్కింగ్ మహిళలు చెర్ విధంగా చూడాలని అన్నారు జిల్లాలో మామిడి పండ్లు ద్వారావాల్యూ ఆధారిత ఉత్పత్తులు కు ఉద్యాన శాఖ,పరిశ్రమల శాఖ లు ప్రణాలికలు రూపొందించాలని అన్నారు మున్సిపాలిటీలలో అమృత్ తదితర పథకాలపై సమీక్షించారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంధ్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్,డి.అర్.డి. ఓ నర్సింహులు,వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా కె.కృష్ణ,జిల్లా సహకార అధికారి శంకరా చారి,జిల్లా అటవీ అధికారి సత్య నారాయణ,గనుల శాఖ సహాయ సంచాలకులు సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాల తనిఖీ



**మిర్యాలగూడ మే 27 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణము, రూరల్ ప్రాంతాలలోనూ నిర్వహిస్తున్న విత్తనాల షాపులు ఫర్టిలైజర్స్ షాపులను మండల వ్యవసాయ అధికారి డి.సైదానాయక్ తో పోలీసు డిపార్ట్మెంట్ వన్టౌన్ సిఐ మోతి రాము, ఎస్ఐ సైదిరెడ్డి, టూ టౌన్ సిఐ రాంనర్సయ్య, రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య, జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించి వారి రికార్డులను బిల్ బుక్కులను ఇన్వాయిస్లను తనిఖీ చేసి నకిలీ విత్తనాల నిర్మూలనకు, ఎవరైనా విత్తన డీలర్లు నకిలీ విత్తనాలు విక్రయిస్తే వారిపై కఠిన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. బిల్ బుక్కులు రికార్డులు స్టాక్ రిజిస్టర్లు అన్ని సక్రమంగా నిర్వహించాలని వారిని మిర్యాలగూడ మండల వ్యవసాయ అధికారి, సహాయ వ్యవసాయ సంచాలకులు ఆదేశించారు. డీలర్లు ఎంఆర్పికి మించి విత్తనాలు విక్రయించరాదని ఆదేశించారు. ఎవరైనా డీలర్లు నకిలీ విత్తనాలు విక్రయించినట్లయితే వారిపై శాఖాపర చర్యలు తీసుకొని వారి లైసెన్సు రద్దు చేస్తామని హెచ్చరించారు?

# విద్యుత్ సామాగ్రి పంపిణీ చేయాలి

## విద్యుత్ డివిజన్ కార్యాలయం ముందు ధర్నా

మిర్యాలగూడ మే 27 అక్షిత ప్రతినిధి :
వ్యవసాయానికి అవసరమైన మోటర్లు ట్రాన్స్ఫార్మర్లు మంజూరైనప్పటికీ విద్యుత్ సామాగ్రి అందించకపోవడంతో రైతుల ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే విద్యుత్ సామాగ్రి పంపిణీ చేయాలని రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం విద్యుత్ డివిజన్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత సీజన్లో వ్యవసాయానికి మోటర్లు, ట్రాన్స్ఫార్మర్లు అవసరం ఉందని రైతులు డీడీలు సిద్దం చేసుకుని ఎదురుచూస్తున్నారని గత యాసంగి సీజన్ పూర్తయి ఇప్పుడు వానకాలం సీజన్ మొదలైందని ఆయన ఇప్పటివరకు ట్రాన్స్ఫార్మర్లు మోటర్లు బిగించలేదని ఆరోపించారు. ముఖ్యంగా నల్గొండ స్టోర్లో విద్యుత్ సామాగ్రి పంపిణీ చేయడం లేదని ఆరోపించారు. డీడీలు కట్టి, శాంక్షన్లై, వర్క ఆర్డర్ ఇచ్చినప్పటికీ మెటీరియల్ లేక విద్యుత్ పనులు ప్రారంభం కావడం లేదని ఇదేమిటిని అధికారుల ప్రశ్నిస్తే కాంట్రాక్టర్లకు అడగాలని సూచిస్తున్నారని, కాంట్రాక్టర్లను అడిగితే మెటీరియల్ ఇవ్వడం లేదని సమాధానం చెబుతున్నారని దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఓఆర్సి కింద దరఖాస్తు చేసుకున్న పోల్స్ ఇవ్వడం లేదని చెప్పారు తక్షణమే విద్యుత్ మెటీరియల్ అందించి రైతులకు కరెంటు ఇబ్బందులను తొలగించాలని డిమాండ్ చేశారు. అనంతరం డివిజన్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, నాయకులు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, బావాండ్ల పాండు, ఎం.రవినాయక్, రైతు సంఘం నాయకులు పాదూరి శశిధర్ రెడ్డి, గోవింద్రెడ్డి, పి.గోవర్ధన సైదమ్మ కొన్ రెడ్డి వెంకట్ రెడ్డి, కందుకూరి రమేష్, పిల్లుట్ల సైదులు, నాగురుహుస్సేన్, చౌగాని వెంకన్న, నాగేశ్వరరావు నాయక్ పాల్గొన్నారు.

# పోచన్నపేట ఐకెపి సెంటర్లో అవకతవకుల పై విచారణ చేపట్టిన అధికారులు...!



### విచారణలో తల తోక లేని విధంగా రికార్డులలో నమోదు...?

### ఐకెపి సెంటర్ల నిర్వాహకులను దళారులను కాపాడే ప్రయత్నం చేసిన గ్రామస్తులు...!!!

### హుటా హుటిన రెవెన్యూ, మార్కెటింగ్ అధికారుల విచారణ...!!!!

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలో ప్రభుత్వం రైతుల నుండి ధాన్యాన్ని సేకరించడానికి రైతులకు మద్దతు ధర కల్పిస్తూ... ఐకెపి సెంటర్లు, పిఎసిఎస్ సెంటర్లను ఏర్పాటు చేసింది. అయితే ఈ సెంటర్లలో దళారీలు.. కొనుగోలు కేంద్ర నిర్వాహకులతో కుమ్మక్కై... రైతుల వద్ద తక్కువ ధరకు ధాన్యాన్ని సేకరించి... కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి... భూములు సాగులు చేయని రైతుల పేర్ల మీద నమోదు చేస్తూ... సొమ్ము చేసుకుంటున్నారు. ఇలాంటి



సంఘటనే మండలంలోని పోచన్నపేట గ్రామంలో మంగళవారం రాత్రి చోటు చేసుకోగా... ఆ గ్రామంలో ఉన్నటువంటి సిపిఎం నాయకులు కాంటా ఏసి లోడ్ చేస్తున్న లారీని పట్టుకోవడంతో... ఒక్కసారిగా ఐకెపి సెంటర్ల నిర్వాహకం బయటపడింది. దీనితో వెంటనే అక్కడ ఉన్న నాయకులు జిల్లా జాయింట్ కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో... అక్కడ లోడు చేస్తున్న లారీని నిలిపివేయమని ఆదేశాలు జారీ చేయడంతో... స్థానిక తహసిల్దార్ ఇక్కడ ఉన్నటువంటి ఐకెపి నిర్వాహకులతో మాట్లాడి అట్టిలోడును నిలిపివేయడం జరిగింది. బుధవారం ఉదయం 10 గంటలకల్లా



మార్కెటింగ్ అధికారులతో పాటు స్థానిక తహసిల్దార్ ఫణి కిషోర్... అక్కడ నెలకొల్పిన ఐకెపి సెంటర్ ను తనిఖీలు చేయగా నిర్వహిస్తున్న బుక్కులలో తలా తోక లేని విధంగా రికార్డులు నమోదు చేశారు. దీనితో వెంటనే తాసిల్దార్ నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం పూర్తి విచారణ చేస్తున్న క్రమంలో గ్రామస్తులు వివిధ పార్టీల నాయకులు కలసి కొనుగోలు కేంద్ర నిర్వాహకులతో పాటు అక్కడ దళారీ వ్యవస్థ నడుపుతున్న... వ్యాపారస్తులను కాపాడే ప్రయత్నం చేశారు. చివరకుతహసిల్దార్ పంచనామా నిర్వహించి అందరితోటి సంతకాలు సేకరించి రిపోర్ట్ ఉన్నతాధికారులకు పంపించారు. ఏది ఏమైనాపటికి మండలంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాల్లో దళారుల వ్యవస్థ ఎక్కువైందని చెప్పుకోవచ్చు. గ్రామ ఏ ఈ ఓ దగ్గర ఉన్న రికార్డుల ప్రకారం చూసుకున్నప్పటికీ రైతులు తీసుకొచ్చే ధాన్యానికి అంతు పంతు లేకుండా పోతుంది... దీని అంతటికి కారణం అధికారుల నిర్లక్ష్యమా... అధికారులను సైతం మార్కెటింగ్ నిర్వహిస్తున్న .. ఆ శాఖ వైఫల్యమా తేలల్సి ఉంది... ఇప్పటికైనా వచ్చే సీజన్లోనైనా పకడ్బందీగా తనిఖీలు నిర్వహించి ఐకెపి సెంటర్లలో రైతులకు ఇబ్బందులు లేకుండా ఎవరరైతే పంటలు పండిస్తారు వారే కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి అమ్ముకునే విధంగా చూడాలని ఇక్కడ రైతులు కోరుతున్నారు. మొత్తానికి ఈ సెంటర్లో బుధవారం అధికారుల సమక్షంలో నిర్వహించిన... తనిఖీలో లారీలో లోడ్ అయినయ్ 600 చిల్లర బ్యాగులు ఉండగా... నిర్వాహకుల రికార్డులు మాత్రం తక్కువగా నమోదు చేయడం జరిగింది. అలాగే సెంటర్లోకి తీసుకువచ్చిన 150 బస్తాల వ్యాపారి ధాన్యన్ని సైతం అప్పుడే పుట్టుకొచ్చిన రైతులను చూపించి ఐకెపి లారీలో తీసుకువెళ్తే... మళ్లీ కథ మొదటి వస్తాది అనే భావనతో... ప్రైవేట్ వాహనంలో మార్కెటింగ్, సివిల్ సప్లై అధికారులు తమ ఆధీనంలోకి తీసుకొని వెళ్లారు... మంగళవారం సాయంత్రం వరకు ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ముగింపు చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సివిల్ సప్లై అధికారులు, మార్కెటింగ్ ఐకెపి అధికారులు, ఐకెపి సెంటర్ నిర్వాహకులు, గ్రామ రైతులు, పలు పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆసుపత్రిని నిర్మించి పేదలకు వైద్యం అందించాలి

### మా చెరువులలో నీళ్ల నింపాలి

### ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

అసెంబ్లీ సమావేశాల్లో చాలాసార్లు చేర్యాల ఆసుపత్రి గురించి నిధులు అందచేస్తే పేదలకు మంచి వైద్యం అందుతుందని కోరానని తెలిపారు. ఇప్పటికైనా ఈ ప్రాంతంలోని ఆసుపత్రి ని నిర్మించి పేదలకు మంచి వైద్యంను అందుబాటులో ఉంచాలని ఈ సందర్భంగా జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం చేర్యాల మండలకేంద్రంలోని రేణుక గార్డెన్ లో సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా పాల్గొని చేర్యాల, కొమురవెల్లి, మద్దూర్, దూల్మెట్ట మండలాలకు సంబందించిన 69మంది లబ్ధిదారులకు రూ. 1,613,500 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గాన్ని ఆరోగ్యమే మహాభాగ్యంగా నీలిమ హాస్పిటల్ ద్వారా ప్రజలకు సేవలు కొనసాగిస్తున్నాను, గోదావరిలో కావాల్సిన నీళ్లు ఉన్నాయి..కెసిఆర్ ఆనాడు ఎత్తడానికి కావాల్సిన మోటార్లు ఏర్పాటు చేశారు.ఆ మోటార్ల ఆన్ చేసి నీళ్లు పోయించడం చేతకాకపోతే ప్రభుత్వం ఏం చేస్తుందని






ప్రశ్నించారు? 2500 మహిళలకు ఇవ్వలేదు..తులా బంగారం ఇవ్వ లేదు. వృద్ధులు పింఛన్ లు పెంచి ఇస్తలేరు..కానీ అన్ని ఉన్నాక 24 గంటల కరెంటు ఇవ్వడానికి ఏమైందని మండి పడ్డారు. 6 కోట్ల రూ" బిల్లులు ఇవ్వలేక చెరువులు ఎండిపోయాయి, రూ. 6కోట్లు ఇవ్వడానికి పైసల్ ఉండవ్..కానీ అందాల పోటీలకు మాత్రం పైసల్ ఉంటాయట అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మా ప్రాంత చెరువులలో నీళ్లు నింపేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, అన్ని గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీపీలు, మాజీ ఎంపిటిసిలు, మాజీ జెడ్పిటిసిలు, మరియు చేర్యాల మున్సిపల్ మాజీ చైర్పర్సన్, మాజీ కౌన్సిలర్లు, పట్టణ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవం శాఖల సమన్వయంతో విజయవంతం చేయాలి.

### –అటవి భూములు కబ్జా చేస్తే కఠిన చర్యలు.

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**

వన మహోత్సవాన్ని అన్ని శాఖలు సమన్వయం చేసుకుంటూ విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో డి ఎఫ్ ఓ సతీష్ కుమార్ కన్వీనర్ గా జరిగిన వన మహోత్సవం, అటవీ రక్షణ కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ నరసింహ, జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు లతో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ అలాగే డి ఆర్ డి ఏ కలిసి 50.4 లక్షలు, అటవీ శాఖ 2.3 లక్షలు, మున్సిపాలిటీలు 1.3 లక్షల మొక్కలు మొత్తం 54 లక్షల మొక్కలు నాటేందుకు సిద్ధం చేశారనితెలిపారు.పంచాయతీ రాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ 25.87 లక్షల మొక్కలు, మున్సిపాల్టీలు 15 లక్షల మొక్కలు, రెవిన్యూ 1 లక్ష మొక్కలు, హెల్త్ అండ్ మెడికల్ డిపార్ట్మెంట్ వారు 22,500, పోలీస్ శాఖ వారు 27000, ఇండస్ట్రీస్ 16000, సోషల్ వెల్ఫేర్ 7000, బీసీ వెల్ఫేర్ 10000, ట్రైబల్ వెల్ఫేర్ 4000, మైనార్టీ వెల్ఫేర్ 7000, ఆర్ అండ్ బి 15000, ఎక్సైజ్ శాఖ వారు 2 లక్షలు ఇలా అన్ని శాఖలు సమన్వయం చేసుకుంటూ తమకిచ్చిన లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. ఎక్సైజ్ శాఖ వారు ఈత వనాలను సొసైటీల ద్వారా వారికి ఇచ్చిన స్థలాలలో పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. నియోజకవర్గాల వారీగా మండలాల వారీగా ఒక రోజు పెద్ద మొత్తంలో మొక్కలు నాటే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. అదే విధంగా ప్రముఖ రోజులలో పెద్ద ఎత్తున మొక్కలు నాటడానికి సరిపడే స్థలాలను గుర్తించాలని అధికారులకు సూచించారు. వర్షాకాలం మొదలైనందున జూన్ 10 లోపే మొక్కలు పెద్ద ఎత్తున నాటాలని తెలిపారు ప్రజలకు ఉపయోగపడే ఉసిరి, మునగ, కరివేపాకు లాంటి మొక్కలను అలాగే ఔషధ మొక్కలను నాటేలా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు మొక్కలను నాటిన రోజు నుండి చెట్లకి నీళ్లు పోసేందుకు పాదులు చేయాలనీ, ఎరువు వేయాలని, ప్రతిరోజు నీళ్లు పెట్టాలని, మొక్కలకి చుట్టూ రక్షణ ఏర్పాట్లు చేయాలని తెలిపారు తెలిపారు.తదుపరి అటవీ రక్షణ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ అటవీ భూములు ఎవరైనా కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రిజర్వు ఫారెస్ట్, ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా రెవిన్యూ, పోలీస్, అటవీ శాఖ అధికారులు సమన్వయం చేసుకుంటూ రక్షించుకోవాలని సూచించారు. ప్రతిరోజూ అటవీ శాఖ అధికారులు క్షేత్ర స్థాయి లో పర్యాటనలు చేసి కబ్జాలను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు . రెవిన్యూ అధికారులను సమన్వయం చేసుకుంటూ అటవీ అధికారులు డిఫారెస్ట్ భూముల హద్దులు,అటవి భూముల హద్దులు పక్కాగా గుర్తించాలనిసూచించారు.తదుపరి జిల్లా ఎస్పీ నర్సింహ మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు అటవీ క్షేత్రస్థాయి పర్యటన చేసేటప్పుడు, సర్వే చేసేటప్పుడు, భూ సేకరణ సర్వేచేసేటప్పుడు,పంచానామ చేసేటప్పుడు పోలీస్ శాఖ వారికి సమాచారం అందిస్తే బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అటవీ శాఖ భూములు కబ్జాకి గురైనప్పుడు అటవి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటన చేస్తే తమకి తప్పకుండా సమాచారం అందించాలని అటవీ భూములు కబ్జా చేసేందుకు ఉపయోగించే జెసిబి లు,ట్రాక్టర్లు,డోజర్ల లపై బైండొవర్ విధిస్తామని తెలిపారు.ప్రభుత్వ కార్యాలయాలకి సంబంధించిన స్థలాలు, భూములను జూన్ 3 నుండి మండలాలలో జరిగే భూభారతి రెవిన్యూ సదస్సుల లలో రికార్డులలో అప్డేట్ చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కార్యాలయం సంబంధించినఏకౌంటును,పథకాల వారీగా వచ్చిన నిధులు వివరాలను తమకు సమర్పించాలని కలెక్టర్ సూచించారు.జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి తమ శాఖకు చెందిన పనుల పురోగతిని పర్యవేక్షించాలని, అధికారులు ఎప్పటికప్పుడు టూర్ డైరీ ని తమకు సమర్పించాలని, జనాలతో తమ శాఖపై ఉన్న అభిప్రాయాలను తెలుసుకోవాలని, పనులు నాణ్యతగా వేగవంతంగా జరిగేలా కిందిస్థాయి అధికారులపైపర్యవేక్షించాలని, ఎక్కడైనా తప్పు జరిగితే అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశం లో డి ఆర్ డి ఓ వివి అప్పారావు, ఆర్డీఓ లు వేణు మాధవ్, సూర్యనారాయణ, శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, డిపిఓ యాదగిరి,డి ఈఓఅశోక్,సీపీఓ కిషన్, డి ఐ ఈ ఓ భాను నాయక్, సంక్షేమ అధికారులు శంకర్, శ్రీనివాస్ నాయక్, దయానంద రాణి, జగదీశ్వర్రెడ్డి, అబ్కారి సుపరిటెండెంట్ లక్ష్మ నాయక్,జిల్లా పశు సంవర్ధన అధికారి శ్రీనివాస్,ఇండస్ట్రీస్ మేనేజర్ సీతారాంనాయక్,పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి,ఎఫ్ ఆర్ ఓ లు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




# అడ్డగూడూర్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో..20 లక్షల ప్రమాద బీమా చెక్ అందజేత



**అడ్డగూడూరు, అక్షితప్రతినిధి:–**

అడ్డగూడూరు మండలం లక్ష్మీదేవి కాల్వ గ్రామానికి చెంది నిమ్మల వీరయ్య అనే వ్యక్తి బురదలో పడి ప్రమాదవశాత్తు మృతి చెందగా ఆయన కుటుంబానికి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అడ్డగూడూరు శాఖ ఆధ్వర్యంలో ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ ద్వారా మంజూరైన ప్రమాద బీమా కింద 20 లక్షల చెక్కును తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజినల్ మేనేజర్ భూక్య రాజేంద్రప్రసాద్, సీనియర్ మేనేజర్ ఆపరేషన్ సూరజ్ భూటో, డి ఓ ఎఫ్ ఐ సి విష్ణువర్ధన్, ఎస్బిఐ జనరల్ సిఎస్ఎం జిలాని సమీక్షంలో బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఒక సంవత్సరానికి ?1000 ఇన్సూరెన్స్ కట్టినట్లయితే ప్రమాదవశాత్తు మరణించినట్లయితే ఆ వ్యక్తికి 20 లక్షల రూపాయలు బ్యాంకు ద్వారా అందించడం జరుగుతుందని అన్నారు.ప్రతి ఒక్కరూ ప్రమాద బీమా పథకాన్ని వినియోగించుకుని ప్రజలందరూ వారి కుటుంబాలకు ఆసరాగా నిలవాలన్నారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ద్వారా 20 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చెక్ అందజేసిన బ్యాంక్ సిబ్బందికి, లక్ష్మీదేవి కాలువ గ్రామానికి చెందిన వల్లంబట్ల రవీందర్ ప్రోత్సహించడంతో వెయ్యి రూపాయల ఇన్సూరెన్స్ కట్టామని అన్నారు. వెయ్యి రూపాయల ఇన్సూరెన్స్ కట్టడం వల్లే మా కుటుంబానికి 20 లక్షల రూపాయలు ప్రమాద బీమా చెక్ అందజేశారని అన్నారు.మాకు అన్ని విధాలుగా సహకరించిన మా శ్రేయోభిలాషి వల్లంబట్ల రవీందర్ కు, బ్యాంక్ మేనేజర్ బి రాజేంద్రప్రసాద్ , బ్యాంక్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మృతుని భార్య శంకరమ్మ, కొడుకు మహేష్, కుమార్తె మౌనిక బ్యాంక్ క్యాషర్ కే నాగార్జున, ఫీల్డ్ ఆఫీసర్ ప్రవీణ్ , బిడియం శ్యామ్,క్లర్కు రవి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ వ్యవస్థలో కేటీఆర్ అజ్ఞాని

### శకుని పాత్ర పోషిస్తున్న మాజీ మంత్రి

### ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్

**హైదరాబాద్, అక్షితప్రతినిధి:–**

తెలంగాణ రాజకీయాల్లో కేటీఆర్ అజ్ఞాని అని,మాజీమంత్రి కేటీఆర్పై తెలంగాణ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ శకుని పాత్ర పోషిస్తున్నారని మెట్టు సాయి కుమార్ విమర్శించారు. కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకొని పొదుపుగా మాట్లాడాలని స్ట్రాం÷–రగ్ వార్నింగ్ ఇచ్చారు. మంగళవారం గాంధీ భవన్లో మెట్టుసాయి మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్రెడ్డి బీఆర్ఎస్ గురించి పది నిమిషాల పాటు ఆలోచిస్తే.. మీ పార్టీలో ఆ నలుగురు తప్ప ఎవరూ ఉండరని మెట్టు సాయి కుమార్ అన్నారు. తెలంగాణలో కేటీఆర్ భాషలోనే ఆయనకు సమాధానం చెబుతామని మాస్ వార్నింగ్ ఇచ్చారు. డ్రగ్స్ మత్తులో తెలంగాణ భవన్లో కూర్చొని కాంగ్రెస్ ప్రభుత్వం మీద కేటీఆర్ చిల్లర మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. డ్రగ్స్ టెస్టుకు సిద్ధమా అని తమ నేతలు చేసిన ఛాలెంజ్కి కేటీఆర్ భయపడిపోయారని విమర్శలు గుప్పించారు.

# ముడుపుల కోసం పంచాయతీ కార్యదర్శులపై ఇంచార్జ్ ఎంపీడీవో వేధింపులు మానుకోవాలి

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోలుగురి నరసింహ డిమాండ్



**మునుగోడు, అక్షిత ప్రతినిధి:**

మునుగోడు మండల ఇన్చార్జి ఎంపీడీవో విజయ్ భాస్కర్ మండలంలోని పంచాయతీ కార్యదర్శుల ను ఎస్సీ ఎస్టీ బీసీ వెనుకబడిన సామాజిక వర్గానికి చెందిన వారని కార్యదర్శిలనీ చూడకుండా నాకు ఇవ్వాల్సిన మూడు పూలు ఇవ్వాలని చిన్నపాటి ఉద్యోగులమీద కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోలుగురి నరసింహ రైతు సంఘం జిల్లా కార్యదర్శి గురుజ రామచంద్రం డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఐ కార్యాలయంలో కార్యదర్శులపై ఇంచార్జ్ ఎంపీడీవో విజయ్ భాస్కర్ చేస్తున్న కక్షసాధింపులకు వ్యతిరేకంగా విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ గ్రామాలలో గ్రామాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న అణగారిన వర్గాలకు చెందిన కార్యదర్శుల పైన ఇంచార్జ్ ఎంపీడీవో కక్ష సాధింపు చర్యలు తీసుకొని ఆయనకు అనుకూలంగా పనిచేస్తలేరని ఆయన అదుత్సాహంతో ఏ మండలాలలో లేని విధంగా ఏ బి సి గ్రేడ్లు చేసి కార్యదర్శులను ఇతర మండలాలకు బదిలీ చేయాలని ఉన్నత అధికారులకు సిఫారసులు చేయడం సరైంది కాదని మండిపడ్డారు. అదేవిధంగా గ్రామాలలో ఇప్పటివరకు ప్రజా ప్రతినిధిలో పాలన లేకున్నా గ్రామ అభివృద్ధి కోసం ఉన్నత అధికారుల ఆదేశాలను పాటిస్తూ నిత్యం కృషి చేస్తున్న కార్యదర్శుల పైన కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని బదిలీలు చేయడం సరైనది కాదని అన్నారు. మండల కేంద్రంలో పొట్టకూటికోసం రోడ్లమీద చిరు వ్యాపారాలు చేసుకొని జీవనం కొనసాగిస్తున్న వారిని రోడ్ల మీది నుంచి తోపుడు బండ్లు ను తొలగించాలని లేనియెడల జారీ నామాలు విధిస్తామనడం సరైనది కాదని చిరు వ్యాపారస్తుల మీద ఇంచార్జ్ ఎంపీడీవో కక్ష సాధింపులు మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, దళిత హక్కుల పోరాట సమితి నల్లగొండ జిల్లా కన్వీనర్ మాజీ జెడ్పిటిసి గోసుకొండ లింగయ్య, మండల కార్యవర్గ సభ్యులు ఉప్పునూతల రమేష్, దుబ్బ వెంకన్న, వనం వెంకన్న, మండల కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి, మేప్మా, పి.ఎ.సి.ఎస్ కేంద్రాలలో మొలకెత్తిన ధాన్యం

మొలకెత్తిన ధాన్యంతో రైతుల ఆందోళన



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**

అయ్యా మేము తిరుమలగిరి మండలంలోని జలాల్ పురం తో పాటు పలు గ్రామాల ఐకెపి, మెప్మా, పి ఎ సి ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని తెచ్చిన రైతులము గత 45 రోజులుగాఆయా కేంద్రాలలో మా ధాన్యాన్ని పోసినా నేటి వరకు కొనుగోలు చేయకపోవడంతో ఇటీవల కురుస్తున్న వర్షాలకు తమ ధాన్యమంతా తడిసిపోవడం కాకుండా మొలకెత్తి మళ్లీ నరుగా తయారయింది సారు అయిన ఐ కేపీ నిర్వాహకులకు గాని తిరుమలగిరి మండల అధికారులకు గాని ప్రజా ప్రతినిధులకు గాని మా మీద కాస్తయినా కనికరం లేకుండా పోయింది, మేము అరుగాలం కష్టపడి రేయనక పగలనక ఎంతో పెట్టుబడి పెట్టి పండించిన పంటలను ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర వస్తుందని ఆశతో ఐకెపి కేంద్రాల్లో పోస్తే మా ఆశలన్ని అడియాశలైపోయి మా బతుకంతా ఆగమై పోయింది. కానీ వేరే ఇతర వ్యాపారులు గాని మా ధాన్యాన్ని కొనలేని పరిస్థితి ఏర్పడింది. మేము మా కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడింది. అటు పంట కోసం ఎరువుల కోసం విత్తనాల కోసం తెచ్చిన పెట్టుబడి తీర్చలేక వడ్డీ పెరుగుతూ వడ్డీ వ్యాపారుల వేధింపులకు గురవుతున్నాము. అయినా కాలం దగ్గరకు వస్తుంది మళ్ళీ దుక్కులు దున్ని నారు వేసే పరిస్థితి ఆసన్నమైంది కాబట్టి మేము ఆడ కత్తెర లో పోక చెక్కల మారి పోయమని అన్నారు. తిరుమలగిరి మండల స్థాయి అధికారులు కూడా మా సమస్యలను మా బాధలను పట్టించుకోవడం లేదు ఇక ఐకెపి, మేప్మా, పి ఎ సి ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాల్లో విపరీతమైన దోపిడీ జరుగుతుంది. ఈ నిర్వాహకులు ఒక బస్తా కు ఒక కిలో 400 తూకం వేస్తూ అలాగే కింట కు ఐదు రూపాయలు అదనంగా వసూలు చేస్తూ దీంతో మిల్లు వ్యాపారులు ఒక లారీ కి వారి ఇష్టానుసారం 10 నుండి 15 క్వింటాళ్ల వరకు ధాన్యాన్ని తరుగు పేరుతో తీస్తుండటం తో మా పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది ఇప్పటికైనా అధికారులు నిర్వాహకుల అక్రమాలపై విచారణ జరిపి వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము అలాగే మండల స్థాయిలో ఉన్న అధికారులు నామమాత్రంగా తనిఖీలు నిర్వహిస్తూ తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తూ మామూళ్ల మత్తులో మునిగి పోయారని వారు అన్నారు. ఇప్పటికైనా ఐకెపి దోపిడీ, మిల్లు



యాజమాన్యాల దోపిడిని అరికట్టి మమ్ములను రక్షించాలని కోరుకుంటున్నాము. అయ్యా కలెక్టర్ గారు మీరు జిల్లా ఉన్నతాధికారి తమరి ఆధ్వర్యంలో ఐకేపీ కేంద్రాలను పరిశీలించి జరుగుతున్న దోపిడీని అరికట్టాలని కోరుతున్నాము.

# వర్షాలకు రోడ్లు దెబ్బతిని, కంకర తేలి డ్రైనేజీనిల్వ వలన పాములు తేళ్లు వస్తున్నాయని డిసిసి మాజీఉపాధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ ఫిర్యాదు

## పరిశీలించి చర్యలు తీసుకుంటామన్న మునిసిపల్ ఏ ఈ వినోద్ ని శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్

**హుజూర్ నగర్ రూరల్ అక్షిత ప్రతినిధి**

హుజూర్ నగర్ మున్సిపాలిటిలో 05వ వార్డులో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కు రోడ్లు దెబ్బతిని, కంకర తేలి డ్రైనేజీ సౌకర్యం పూర్తిగా లేక మురుగునీరు నిల్వ ఉండి పాములు, తేళ్లు రోడ్లపైకి వస్తున్నందున చర్యలు తనుకోవాలని ఈనెల 26న హుజూర్ నగర్ మున్సిపల్ ప్రత్యేక అధికారి అడిషనల్ కలెక్టర్ రాంబాబు కి డిసిసి మాజీ ఉపాధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ సోమవారం గ్రీవెన్స్ డే ఫిర్యాదు చేయడంతో మంగళవారం మున్సిపాలిటీ ఏఈ వినోద్ ఐదో వార్డు ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మన్సూర్ అలీ భారీ వర్షాలకు నిలిచి ఉన్న వర్షపు మురుగు నీటిని కంకర తేలిన రోడ్లను 05 వార్డు గ్రీన్ వుడ్ స్కూల్ ఏరియాలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని మునిసిపల్ ఏ ఈ వినోద్ ని శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ ని కోరారు. వారం రోజుల్లో రోడ్లపై కాలువలలో మురుగు నీరు వర్షపు నీళ్ళు నిలవకుండా గూనలు వేసి వాటిపై మట్టిని వేసి డ్రైనేజీలను రోడ్లను శుభ్రం చేయిస్తామని అధికారులు తెలిపారు. సిసి రోడ్లు డ్రైనేజీల సౌకర్యం ఏర్పాటు చేసేటట్లు చర్యలు తీసుకోవాలని మన్సూర్ అలీ కోరారు.



# ముస్లింలకు మంత్రివర్గంలో చోటు కల్పించి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిని చాటుకోవాలి

## సంచారముస్లిం సంక్షేమసంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ షేక్ మౌలాలి

**అక్షిత న్యూస్ మాడ్గులపల్లి :**

కాంగ్రెస్ పార్టీతోనే ముస్లిం మైనార్టీల సంక్షేమ అభివృద్ధి సాధ్యపడుతుం దని ముస్లింల ఓట్లతో అధికారంలో చేపట్టిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ మంత్రివర్గంలో ముస్లింలకు స్థానం కల్పించి ముస్లిం మైనార్టీలపై తన కున్న చిత్తశుద్ధిని చాటుకోవాలని సంచారముస్లిం సంక్షేమసంఘం ఉమ్మడినల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ షేక్ మౌలాలి అన్నారు.మంగళవారం మాడ్గులపల్లి మండల కేంద్రం లో ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి ఏడాదిన్నర గడిచినప్పటికీ రాష్ట్ర మంత్రి వర్గంలో నేటికీ ముస్లిం సామ జిక వర్గానికి స్థానం కల్పించకపోవ డం శోచనీయమన్నారు. విద్య ఉపాధి



ఉద్యోగ సామజిక రాజకీయ రంగాలలో అత్యంత వెనకబడి ఉన్న ముస్లిం మైనార్టీలను అభివృద్ధి వైపు తీసుకెళ్లాలంటే ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన వ్యక్తి రాష్ట్ర మంత్రి వర్గంలో ఉండితీరాలన్నారు. ముస్లిం ల సంక్షేమం, అభివృద్ధి, హక్కుల సాధన కొరకు శాసనమండలిసభ్యు లు విద్యావంతులు, సామాజిక వేత్త అమిర్ అలీ ఖాన్ ను తెలంగాణ మంత్రి వర్గం లోకి తీసుకోని కాంగ్రెస్ పార్టీకి ముస్లింల పై ఉన్న చిత్తశుద్ధిని చాటు కోవాలని ఆయన కోరారు. ఈవిషయమై సంచార ముస్లిం సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం ఉమ్మడి నల్లల్లగొండ జిల్లాకు ప్రతి నిధ్యం వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కెప్టెన్ నలమద ఉత్తమ్ కుమార్ రెడ్డి, లతో పాటు శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధి లోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చెర్మన్ లు,ఇతర పెద్దలను కలిసి వినతి పత్రాలు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.

# ఈనెల 31న వరంగల్ రైల్వే స్టేషన్ నుండి కాళోజి కళాక్షేత్రం వరకు జరగనున్న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ... స్వాగత ర్యాలీ విజయవంతం చేయండి...!

## పద్మశ్రీ అవార్డు రావడం అణగారిన వర్గాలకు దక్కిన గౌరవం...!!

## మాదిగల మహాత్ముడు మంద కృష్ణ మాదిగ...!!!

## పేరెల్లి ఎలిషా మాదిగ

## ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రధాన కార్యదర్శి ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా ఇంఛార్జీ...!!!!





**జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**

, బచ్చన్నపేట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ముఖ్య నాయకులతో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు లిపైసా రాజశేఖర్ మాదిగ... అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశనికి ముఖ్య అతిధిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి,జనగామ జిల్లా ఇంచార్జి పేరెల్లి ఎలీషా మాదిగ పాల్గొని... మాట్లాడుతూ... భారత అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ పురస్కారాన్ని భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకొని ఈనెల 31న ఢిల్లీ నుంచి వరంగల్ నగరానికి విచ్చేయుచున్న పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగకి ఘన స్వాగతం పలకడానికి ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల శ్రేణులు ప్రతి గ్రామం నుంచి పెద్ద ఎత్తున స్వాగత ర్యాలీలో పాల్గొనే విధంగా వాహనాలతో ఉదయం 10 గంటలకు వరంగల్ రైల్వే స్టేషన్ కు తరలిరావాలని కోరుతూ సమావేశంలో ప్రకటించడం జరిగింది. బచ్చన్నపేట మండల నాయకత్వంతో పని విభజన చేసి, గ్రామాలకు ఇంచార్జీలను నియమించి ఆయా గ్రామాల నుంచి వాహనాలను ఎక్కువ మొత్తంలో తరలించాలని కోరడం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ, ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకులు ఇనుముల నర్సయ్య మాదిగ, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి సందెన రవీందర్ మాదిగ, ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు అల్వాల నర్సింగరావు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి అల్వాల రాజు మాదిగ,ఎమ్మెస్పీ జిల్లా నాయకులు పాకాల కుమార స్వామి, బందారం చిరంజీవి మాదిగ,మాజీ సర్పంచ్ గందమల్ల ఇస్తారి, కర్రె ప్రకాష్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు అల్వాల అనిల్ కుమార్ మాదిగ,ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు అల్వాల వి జయ్ మాదిగ,కొల్లూరి సంపత్ మాదిగ,అల్వాల రాజేష్ మాదిగ,బావాండ్లపల్లి సంజయ్ మాదిగ, కర్రె నవీన్ మాదిగ, అల్వాల శ్రీకాంత్ మాదిగ, కర్రె సురేష్ మాదిగ,కర్రె సుమన్ ,ఉప్పరి వెంకటేష్ అల్వాల పవన్,తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మూరిని కలిసిన మండల నాయకుడు



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కి ఇటీవల కాలికి గాయమై హైదరాబాదులో విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా, మంగళవారం చేర్యాల మండలం నాయకుల బృందం కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ని కలిసి వారి యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. కొమ్మూరిని కలిసిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజ మల్లేశం, చేర్యాల మండల అధ్యక్షులు కొమ్ము రవి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాకేష్ కృష్ణన్, రాంపూర్ గ్రామ మాజీ సర్పంచ్ రంగు శివశంకర్ గౌడ్, నల్ల పోచమ్మ దేవస్థాన చైర్మన్ గూడేపు మహేష్, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బైరగోని భాను ప్రకాష్ గౌడ్, మండల యువజన నాయకులు ఆరుట్ల వినీత్ బాబు, మరియు తదితర నాయకులు ఉన్నారు.

# బిజెపి మండల అధ్యక్షునికి దివ్యాంగుల వినతి పత్రం

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలంలో దివ్యాంగుల జెయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు మంగళవారం బీజేపీ చేర్యాల మండల అధ్యక్షుడు వడ్లకొండ సంజీవులు ని కలిసి చేర్యాల పట్టణంలో వికలాంగులకు ఒక కమ్యూనిటీ భవనం ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సంజీవులు మాట్లాడుతూ వికలాంగుల న్యాయమైన కోరికు సంఘీభావం తెలుపుతూ, భారతీయ జనతా పార్టీ తరపున భవిష్యత్తులో వారికి ప్రభుత్వ పరంగా రావలసిన అన్ని వసతులకు పూర్తి సంఘీభావం తెలిపి అన్నిటికీ ముందుండి కొట్లాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలింగ్ మెంబర్ నర మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు ముచ్చంతల సిద్ధారెడ్డి, కిషన్ మోర్చా జిల్లా సెక్రెటరీ ఆవుల అజిత్ కుమార్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి వ్యాసరేని లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో దీర్ఘకాలిక రుణాల చెక్కుల పంపిణీ

**హుజూర్ నగర్ రూరల్ అక్షిత ప్రతినిధి**

హుజూర్ నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం నందు చైర్మన్ జక్కుల నరేందర్ యాదవ్ ఆధ్వర్యంలో సంఘం నుండి దీర్ఘకాలిక రుణాలు పొందినటువంటి జక్కుల నాగరాజు షీప్ 800000/- మట్టపల్లి శైలజ డైరీ 450000/- రైతులకు మంగళవారం చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు కంచర్ల మధుసూదన్ రెడ్డి, గోసుల శ్రీను , దుగ్గి బ్రహ్మం, కందుల పద్మ , భూక్య లచ్చిరాం నాయక్, రాయల వెంకటేశ్వర్లు కార్యదర్శి పులిచింతల నరేందర్ రెడ్డి మరియు సంఘ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.



# సబ్సిడీ పైన ఎరువులు విత్తనాలు పంపిణీ...

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

దుండిగల్ పురపాలక పరిది బోరంపేట లోప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి మండల వ్యవసాయ అధికారి యాదగిరి 50% సబ్సిడీపై పైన పచ్చి రొట్టె ఎరువులను అనగా జనుము జీలుగా విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం బౌరంపేట మరియు దుండిగల్ సెంటర్లలో కలిపి 14.8 క్వింటాల జనుము 5 క్వింటాళ్లు జీలుగా విత్తనాలు



అందుబాటులో కలవు దీనికిగాను రైతులు తమ యొక్క పట్టా పాస్ పుస్తకము ఆధార్ కార్డు మరియు ఫోన్ నెంబర్ తో మండల వ్యవసాయ అధికారి కి సంప్రదించి పర్మిట్ తీసుకొని అదే రోజు విత్తనాన్ని కొనుగోలసిందిగా తెలియజేయడం జరిగింది అన్నారు. 1). జనుము బస్తా(40%ఖస్త్రం%) పూర్తి ధర %=౦%. 5020/-రైతు చెల్లించే ధర 2510/ 2) జిలుగ బస్తా (30 కేజీలు పూర్తి ధర 4275/-రైతు చెల్లించే ధర 2137.50/ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు.సర్గారి భీమ్ రెడ్డి చౌదరి మహిపాల్ రెడ్డి రైతులు కట్ట అమరేందర్ రెడ్డి,సర్గారి వీర రెడ్డి , పీసరి నర్సారెడ్డి, ఆకుల ఈశ్వరయ్య, భరత్ రెడ్డి లబ్ది పేర్ల బిక్షపతి గౌడ్ పాల్గొన్నారు..

# ఏపీఎం శ్రీనివాస్ రెడ్డిని సస్పెండ్ చేయాలి

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

మార్కెట్లలను తనిఖీ చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్న ఏపిఎం శ్రీనివాస్ రెడ్డిని సస్పెండ్ చేయాలి.రైస్ మిల్లలతో కుమ్మక్కైన అధికారులను సస్పెండ్ చేయాలి.పోయిన ధాన్యాన్ని రికవరీ చేసి రైతుల అకౌంట్లో నగదును జమ చేయాలి.మరిముత్యాల ల లో ఎంక్వయిరీ చేయగా 225 బస్తాలు దోపిడీ వెలుగులోకి వచ్చింది.సిపిఎం మండల కార్యదర్శి తాడూరి రవీందర్ డిమాండ్కొమురవెల్లిమండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం తేలు ఇస్తారి అధ్యక్షత జరగగా ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి తాడూరి రవీందర్ మాట్లాడుతూ మండలంలోని ప్రధానంగా మార్కెట్లో ప్రారంభోత్సవాల్లో కనీసం కాంటాలను పట్టించుకోకుండా రైస్ మిల్లర్లతో కుమ్మక్కై ఏపీఎం శ్రీనివాస్ రెడ్డి తనదైన శైలి తో గ్రామాల్లో మహిళా గ్రూపులతో మార్కెట్లో నడుస్తున్న క్రమంలో మార్కెట్లోకి వచ్చి కాంటాలను సమస్యలను అడగకుండా మార్కెట్లో పనిచేస్తున్న మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వాళ్లను భయభ్రాంతులకు గురిచేస్తూ, వారి యొక్క పెత్తనం రైస్ మిల్లర్లతో కుమ్మక్కై కాంటాల్లో సెట్టింగ్ కు పాల్పడి పెద్ద ఎత్తున రైతుల ధాన్యాన్ని చీటింగ్ చేసి అవినీతికి పాల్పడి మహిళా గ్రూపులను బదనాం చేయాలని పన్నాగం పన్ని ఈ కుట్ర చేశారని వీరికి సహకరించిన మండల స్థాయి అధికారులను విచారణ చేసి సస్పెండ్ చేసి చీటింగ్ కేసు నమోదు చేయాలి. చీటింగ్ కు గురైన ధాన్యం డబ్బులు ఎంతయితే ఉంటదో అది విచారణ చేసి



సంబంధిత రైతుల ఖాతాల్లో జమ చేయాలి. మండలంలోని కొన్ని గ్రామాల ఐకెపి సెంటర్లలో ఏ వైరు గాని ఇతర వస్తువులు ఏవి గాని నేనే తీసుకొచ్చి ఇస్తా మీరు ఏం తేవద్దు ఏదైనా నాతోటి మాట్లాడండి అని చెబుతూ తప్పుడు పద్ధతుల్లో బిల్లులు పెట్టుకుంటూ ఐకెపి సెంటర్లను నిర్వీర్యం చేస్తున్న ఏపీఎం శ్రీనివాస్ రెడ్డిని తక్షణం సస్పెండ్ చేసి రైతులను ఆదుకోవాలి. లేనిపక్షంలో మండలంలోని అన్ని గ్రామాల రైతులను చైతన్యం చేసి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అత్తిని శారద, ఎస్ ఎఫ్ ఐ చేర్యాల డివిజన్ తాడూరి భరత్, నీల బిక్షపతి, సార్ల యాదయ్య, మేకల కృపాకర్, దయానంద్, రవి, శ్రవణాచారి, పుట్ట అంజయ్య తదితరులు పాల్గొన్నారు

# జవహర్ లాల్ నెహ్రూ మాజీ ప్రధాని వర్ధంతి



**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

కొమురవెల్లి మండల కేంద్రంలోని జనగాండిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీమహదేవుని శ్రీనివాస్ వారి ఆదేశాల మేరకు కొమురవెల్లి మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య పోరాటయోధుడు, నవ భారత నిర్మాత, దేశ తొలి ప్రధానమంత్రి, భారతరత్న జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా ఆ మహానేతకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ప్రజాస్వామిక, ప్రగతిశీల భారతావనికి పునాది వేసిన మహనీయుడు స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూని స్మరించు కోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ చింతల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి బుడిగే బిక్షపతి, కార్యదర్శి శెట్టిపల్లి విజేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎరుపుల రాజు, రాసులాబాద్ గ్రామ శాఖ అధ్యక్షులు జనగాం శ్రీకాంత్, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు బొచ్చు ఎల్లయ్య యాదవ్, లింగంపల్లి రాజయ్య, సార్ల కనకయ్య, చింతల పరశురాములు, దండు రమేష్, బుడిగే అనిల్, బుడిగ సుమన్, పుట్ట రమేష్, కొయ్యడ ప్రశాంత్, ఎలిశెట్టి కిరణ్, గోదల నవీన్, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# ప్రారంభోత్సవకు సిద్ధమైన ఖమ్మం మహిళా మార్ట్




**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-సుస్థిర జీవనోపాధి లక్ష్యంగా మహిళా మార్ట్ ఏర్పాటు**

**-మహిళా మార్ట్ ను లాభాల బాటలో నడిపేలా అవసరమైన కార్యచరణ**

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

మహిళా సంఘాలకు అర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఖమ్మం మహిళా మార్ట్ బుధవారం మంత్రులచే అధికారంగా ప్రారంభోత్సవంకు సంసిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ వెల్లడించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ సీక్వెల్ రోడ్డులోని ఖమ్మం మహిళా మార్ట్ ను సందర్శించి మంత్రులచే ప్రారంభోత్సవ





ఏర్పాటు పనులను పరిశీలించారు. మార్ట్ లో ఏర్పాటు చేయు ఆర్గానిక్ ఉత్పత్తులు మహిళాలచే చేసిన తినుబండారాలు బొమ్మలు ఎక్విప్మెంట్ లపై ప్రొడక్ట్స్ స్వయం తయారీ ఇతర ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఖమ్మం బ్రాండ్ మార్క్ ను పరిశీలించారు.మార్ట్ ఆకర్షణీయంగా ఉండే విధంగా కంప్యూటరైజ్ బిల్లు లోగోల నిర్వహణ పట్ల అధికారులను కలెక్టర్ అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మహిళా మార్ట్ నిర్వహణపై మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించామని అన్నారు. మహిళా మార్ట్ ను లాభాల బాటలో నడిపేలా మహిళా సంఘాలకు ప్రత్యేక కార్యచరణ రూపొంచామని చెప్పారు.మహిళా మార్ట్ లో ఏసి ఏర్పాటు ద్వారా ప్రతి నెలా కరెంట్ బిల్లు అధికంగా వస్తుందని మహిళా మార్ట్ ప్రారంభించిన తర్వాత నిర్వహణ బాధ్యత స్వశక్తి మహిళా సంఘాలపై మాత్రమే ఉంటుందని వీటిని పరిశీలించి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు.మహిళా మార్ట్ ముందు భాగంలో ఉన్న ఓపెన్ స్పేస్ లో రిటైల్ బిజినెస్ క్రింద ఏర్పాటు చేస్తున్న వాటిని వర్షం వచ్చిన కూడా ఇబ్బంది లేకుండా నీడలో కూర్చొనే విధంగా సీటింగ్ అరేంజ్మెంట్ పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలన్నారు.మహిళా మార్ట్ నిర్వహణ కట్టుదిట్టంగా ఉండాలని సామాన్లు అందంగా పొందికగా అమర్చాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.మహిళా మార్ట్ లో పెట్టే వస్తువుల స్టాక్ నిల్వలు పకడ్బందీగా భద్రపరిచేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి పీఆర్ ఈఈ మహేష్ బాబు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక రుణం చెక్కులు అందజేత

హుజూర్ నగర్,అక్షిత ప్రతినిధి :

హుజూర్ నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం నందు చైర్మన్ జక్కుల నరేందర్ యాదవ్ ఆధ్వర్యంలో దీర్ఘకాలిక రుణం పొందిన రైతులు జక్కుల నాగరాజు షీప్ 8 లక్షలు,మట్టపల్లి శైలజ డైరీ 450000/- చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు కంచర్ల మధుసూదన్ రెడ్డి, గోసుల శ్రీను,దుగ్గి బ్రహ్మం,కందుల పద్మ ,భూక్య లచ్చిరాం నాయక్,రాయల వెంకటేశ్వర్లు కార్యదర్శి పులిచింతల నరేందర్ రెడ్డి సంఘ సభ్యులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కూలీలు వందరోజుల పని దినాలను సద్వినియోగం చేసుకోవాలి: ఎంపీడీవో హరిసింగ్



నడిగూడెం, అక్షిత న్యూస్:

ఉపాధి కూలీలకు వంద రోజుల పని దినాలను కల్పించేందుకు ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని ఎంపీడీవో హరిసింగ్ ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. మంగళవారం కరివిరాలలో పని చేస్తున్న ఉపాధి కూలీల హాజరును,నర్సరీని, చెన్నకేశవాపురం గ్రామంలో సెగ్రికేషన్ షెడ్ ను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ మండలంలోని సెగ్రి కేషన్ షెడ్లను ఉపయోగంలోకి తేవాలని,గ్రామాలలో తడి,పొడి చెత్తను సేకరించాలని పంచాయతీ కార్యదర్శులను కోరారు. తడి చెత్త, పొడి చెత్త వేరు వేరుగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అన్వర్, టిఎ సురేష్, ఫీల్డ్ అసిస్టెంట్ ఉషారాణి, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీని సందర్శించిన రాష్ట్ర మార్కెటింగ్ శాఖ సంచాలకులు జి లక్ష్మీబాయి

హుజూర్ నగర్,అక్షిత ప్రతినిధి :

హుజూర్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మరియు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ల ఆదేశాల మేరకు మంగళవారం రాష్ట్ర మార్కెటింగ్ శాఖ సంచాలకులు జి. లక్ష్మి బాయి, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్ లక్ష్మణ్ గౌడ్, మార్కెటింగ్ శాఖ వరంగల్ జాయింట్ డైరెక్టర్ ఉప్పల శ్రీనివాస్, మార్కెటింగ్ నల్గొండ డిఇఇ రవీందర్ రెడ్డి లు సందర్శించి నూతన కమిటీ ఆధ్వర్యంలో కోరిన పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ దేశముఖ్ రాధిక అరుణ్ కుమార్ మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

# మరో పోరాటానికి కమ్యూనిస్టులు సన్నద్ధం కావాలి..!

## సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి సాగర్

మరిపెడ అక్షిత ప్రతినిధి:-

స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు పూర్తి చేసుకున్న నేటికీ కార్మిక, కర్షక, విద్యార్థి యువజన సమస్యల తోపాటు ఆర్థిక, సామాజిక, రాజకీయ సమస్యలు పరిష్కారం కాలేదని వాటి పరిష్కారానికి మరో పోరాటానికి కమ్యూనిస్టులు సన్నిద్ధం కావాలని సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి సాగర్ పిలుపునిచ్చారు. మహబూబాద్ జిల్లా మరిపెడ పట్టణ కేంద్రంలో జరుగుతున్న రాజకీయ శిక్షణ తరగతులాల్లో భాగంగా మంగళవారం జాతీయ ఉద్యమ చరిత్ర- “తెలంగాణ సాయుధ పోరాటం”అంశంపై మూడో రోజు క్లాసును బోధించడానికి టీ సాగర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ క్లాసులకు ప్రిన్సిపాల్ గా అలవాల వీరయ్య వ్యవహరించగా, జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ తో కలిసి సాగర్ మాట్లాడుతూ మనకంటే వెనకాల స్వాతంత్రం వచ్చిన చైనా ఇవాళ ప్రపంచ దేశాలకు సవాలు చేస్తు అభివృద్ధిలో దూసుకుపోతుంటే మనం అమెరికాను చూసి భయపడుతున్నామన్నారు. స్వతంత్ర ఉద్యమం నుండి అనేక ప్రజాసంఘాల పేరుతో ప్రజలకు సేవ చేస్తూ కమ్యూనిస్టు పార్టీలు ముందున్నాయన్నారు. ఆ పోరాటం జరిగినాడు ఆర్ఎస్ఎస్ బిజెపి పార్టీలు అడ్రస్ లేవని ఎద్దేవా చేశారు. ఈ దేశంలో ఆర్థిక సామాజిక రాజకీయ సమస్యలు పరిష్కారం అవ్వటానికి కమ్యూనిస్టు పోరాటాలే ఏకైక మార్గమని రానున్న కాలంలో కమ్యూనిస్టు కార్యకర్తలు పోరాటంలో ముందుండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునుగంటి రాజన్న, సుర్న పు సోమయ్య, కుంట ఉపేందర్, కందనూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్, నాయకులు బాణాల రాజన్న, దుండి వీరన్న, జిన్న లచ్చయ్య, బోడపట్ల రాజశేఖర్, కందాల రమేష్, కొండ ఉప్పలయ్య, దొంతు మమత, తదితరులు ఉన్నారు.

# భూభారతి చట్టం అమలులో సర్వేయర్ల పాత్ర కీలకం

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

-శిక్షణ పొందిన సర్వేయర్లు భూ హద్దులలో రైతులకు న్యాయం చేయాలి

-ల్యాండ్ సర్వేయర్ల శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

-టిటిడిసి లో నిర్వహిస్తున్న లైసెన్స్ సర్వేయర్లల శిక్షణ కార్యక్రమంలో దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం /అక్షిత బ్యూరో :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టంలో భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి లైసెన్స్ సర్వేయర్ల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం స్థానిక టిటిడిసి భవనంలో సర్వే ల్యాండ్ రికార్డు శాఖ ఆధ్వర్యంలో లైసెన్స్ సర్వేయర్లకు మొదటి బ్యాచ్ శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరైనారు.భూ భారతి చట్టం భూ సమస్యలపై సమగ్ర అవగాహన భూ మ్యాప్ నక్షా భూ హద్దులు తదితర విషయాలపై స్పష్టంగా సర్వేయర్ల అవసరమని వారి విధుల పై అవగాహన కల్పిస్తు కలెక్టర్ వారికి దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ భూభారతి చట్టం అమలులో లైసెన్స్డ సర్వేయర్లు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని అన్నారు. సర్వేయర్ల కొరతను అధిగమించేందుకు వీలుగా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఐదు వేల మంది లైసెన్సుడ్ సర్వేయర్లను ఎంపిక చేసి వారికి శిక్షణ అందించి అర్హత సాధించిన వారికి లైసెన్సులను జారీ చేయనుందని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హత కలిగిన వారికి శిక్షణ కోసం ఎంపిక చేశామని అన్నారు. 50 రోజుల పాటు వీరికి భూముల సర్వేలో నిష్ణాతులు అనుభవజ్ఞులైన వారిచే శిక్షణ ఇస్తున్నామని వివరించారు.భూభారతి చట్టంలో పొందుపర్చిన సెక్షన్ ల ప్రకారం భూముల క్రయవిక్రయాలు సక్సేషన్ వంటి వాటికి సంబంధించి క్షేత్రస్థాయిలో భూముల సర్వే జరిపి మ్యాప్ లను రూపొందించాల్సి ఉంటుందన్నారు. భవిష్యత్తులో ఎలాంటి వివాదాలకు ఆస్కారం ఉండకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం వ్యవసాయ భూములకు కూడా సర్వే మ్యాప్ లను జతచేయాలని భూభారతి చట్టంలో పొందుపర్చిందని స్పష్టం చేశారు. ఈ మేరకు లైసెన్సుడ్ సర్వేయర్లు సర్వే జరిపి భూముల హద్దులు సమగ్ర వివరాలతో సర్వే మ్యాప్ లను సమర్పిస్తే, వాటిని ప్రభుత్వ సర్వేయర్లు పరిశీలించి ఆమోదించిన మీదట పట్టా పాస్ బుక్ కు జతచేయడం జరుగుతుందని తెలిపారు. పట్టా పాస్ బుక్ లు కలిగిన రైతులు ఎవరైనా సరే సర్వే మ్యాప్ కోసం దరఖాస్తు చేసుకుని లైసెన్సుడ్ సర్వేయర్లచే సర్వే చేయించుకోవచ్చని సూచించారు.అదేవిధంగా ప్రభుత్వం ప్రతి భూమి పార్సిల్ కు ఆధార్ తరహాలో భూధార్ నెంబర్ ను కేటాయించనుందని దీని కోసం కూడా లైసెన్సుడ్ సర్వేయర్ల సేవలు అవసరం అవుతాయని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని శిక్షణ సందర్భంగా నేర్పించే అంశాలను చక్కగా ఆకళింపు చేసుకోవాలని, శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి తద్వారా భూ వివాదాలకు తావు లేకుండా చేయాలనే ప్రభుత్వ సంకల్పం నెరవే రుతుందని అన్నారు. పాటు తాను కూడా ఎప్పటికప్పుడు నిశితంగా పర్యవేక్షిస్తానని అన్నారు.